

ఎండిపోయిన వ్యవసాయ బావి



పాతాళం చేరిన గంగమ్మ

- భగీరథ ప్రయత్నంలో రైతులు
- ఎండుతున్న పంటలు, బోర్ల తవ్వకాల్లో రైతులు
- రైతులకు తప్పని తిప్పలు

సంబేపల్లె, ఏప్రిల్ 28: హలం పట్టి పొలం దున్నే రైతన్నలు ఎందరో ఆకలి తీర్చే అన్నదాతలు. పుడమితల్లే వారికి జీవనాధారం. గంగమ్మ తోడుంటే ఆ రైతులకు పండుగే. అలాంటి రైతులకు కన్నీటి కష్టాలు మొదలయ్యాయి. రోజురోజుకు పెరిగిపోతున్న ఎండలతో సంబేపల్లె మండలంలో గంగమ్మ పాతాళం చేరుతోంది. ఒక పక్క భానుడి సెగలు, మరోపక్క పెట్టిన పంటలు కళ్లముందు ఎండుతుంటే రైతు కంట కన్నీరు ఆగడం లేదు. అప్పు చేసి బోరు బావులను తవ్వుతున్నారు. ఆనాడు భగీరథ మహారాజు ఆకాశ గంగను భూమిపైకి తెచ్చేందుకు భగీరథ ప్రయత్నం చేస్తే ఈనాటి రైతులు పాతాళం చేరిన గంగమ్మను భూమిపైకి తెచ్చేందుకు భగీరథ ప్రయత్నమే చేస్తున్నారని చెప్పవచ్చు. దేశానికి రైతులు పట్టుకొమ్మలంటూ రైతేరాజు అంటూ గొప్పలు చెప్పే ప్రభుత్వాలు రైతుల ప్రయోజనాలను పట్టించుకోవడం లేదు. రైతులకు సాగునీరు లేక పల్లె జనాలకు తాగునీరు లేక ఎన్నో అవస్థలు పడుతున్నారు. వర్షాభావ పరిస్థితులు రైతును పట్టిపీడిస్తున్నాయి. ప్రస్తుత ప్రభుత్వంలో బోరుబావులు తవ్వేందుకు ధరలు పెంచేశారు. 800 నుంచి 1000 అడుగులు బోర్లు వేసినా గంగమ్మ కనికరించడం లేదు. బోరుబావులను నమ్ముకుని పంట సాగులు చేసిన రైతు బోరుబావులు నీరు రాక ఒట్టిపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. పంటలను కాపాడుకునేందుకు ఒక ట్యాంకర్ నీరు 800 రూపాయలు పెట్టి కొందరు రైతులు టమోటా పంటను కాపాడుకుంటున్నారు.

ఐదేళ్లతో పోలిస్తే భారీగా పెరిగిన బోరు బండి ధరలు

ఐదేళ్లకు ముందు రైతులు బోరుబావి తవ్వకాలకు 300 అడుగుల వరకు 80 నుంచి 85 రూపాయలు ఉండేది. ప్రస్తుతం 110 రూపాయలు పెంచారు. ఆ తర్వాత ప్రతి 100 అడుగులకు ధర పెంచుతూ 10, 15, 30, 60, 80 అలా ధరలు విపరీతంగా పెంచేశారు. దీంతో రైతులు బోరుబావి తవ్వాలంటే లక్ష రూపాయలు పైన ఖర్చు వస్తోంది. గతంలో కేసింగ్ అడుగు 250 రూపాయలు నుంచి 300 ఉండేది. ప్రస్తుతం కేసింగ్ అడుగు 400 రూపాయలకు పెంచారు. బోరుబండి యజమానులు ధరలు విపరీతంగా పెంచడంతో రైతులకు అదనపు భారంగా మారింది.

ఆరు బోరు బావులు తవ్వినా గంగమ్మ కరుణించలే..



ఒకటి, రెండు కాదు ఏకంగా ఆరు బోరు బావులు తవ్వించినా గంగమ్మ కరుణించలే. ఒక్కొక్క బోరు బావి 600నుండి 800 అడుగులు తవ్వించి సుమారు ఐదు లక్షల రూపాయలు ఖర్చు పెట్టి అయినా ఫలితం లేదు. అప్పు చేసి ఎంతో మంది బోరుబావులు తవ్వుతున్నారు. ఇలాంటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

- అనగాని రమణయ్య, రైతు, ముదినేనివడ్లపల్లె

ట్యాంకర్ ద్వారా తడులు అందిస్తున్నా..



బోరుబావిని నమ్ముకుని ఒక ఎకరా టమోటా సాగు చేసి తీరా దిగుబడి వచ్చే సమయంలో బోరులో నీరు రాలేదు. పంట ఎండిపోతుండటంతో ట్యాంకర్ నీరు 800 రూపాయలు పెట్టి నీటి తడులు అందిస్తున్నాం. బోర్లు వేసినా ప్రస్తుతం నీరుపడతాయన్న నమ్మకం లేదు. ఎండలు మండిపోతున్నాయి. పంటను కాపాడుకోవడం గగనంగా మారింది.

- గోబ్రేనాయక్, రోడ్డువార ఎస్టీకాలనీ, దేవపట్ల




పెద్దజంగంపల్లి వద్ద బోరు కింద ఎండిన వేరుశనగ

గుండె గుబిల్లు

- వందల నుంచి వేలల్లోకి కరెంటు బిల్లులు
- బిల్లుల పేరుతో వినియోగదారుల నిలువు దోపిడీ
- రకరకాల పేరుతో ప్రజలపై బాదుడే.. బాదుడు...
- ఐదేళ్లలో 100 శాతానికి పైగా పెరిగిన విద్యుత్ బిల్లులు
- కరెంటు చార్జీలు పెంచమనే.. నాటి ఎన్నికల హామీకి తూట్లు

ఏరు దాటేదాక.. ఓడ మల్లన్న.. ఏరు దాటాకా.. బోడి మల్లన్న.. అనే సామెత.. మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఖచ్చితంగా సరిపోతుంది. 2019 ఎన్నికలకు ముందు సాధ్యాసాధ్యాలతో సంబంధం లేకుండా నోటికి ఏది పడితే.. అది హామీలుగా ఇచ్చారు. ఒక్క అవకాశం ఇవ్వండి.. మీ బతుకులు మార్చేస్తా.. మంచి పాలన అందిస్తా అన్నాడు.. గొర్రె కసాయిని నమ్మిన చందంగా జగన్ మోసకారి మాటలను జనం వేలంవెర్రిగా నమ్మారు. జగన్‌మోహన్‌రెడ్డికి బ్రహ్మండమైన మెజార్టీని ఇచ్చారు. అధికారం చేతికి దక్కగానే తన అసలు స్వరూపం చూపించడం మొదలు పెట్టాడు. కరెంటు బిల్లులు పెంచమని చెప్పిన హామీ గాలిలో కలిసిపోయింది. అధికారంలోకి వచ్చాక ప్రజలపై బాదుడే.. బాదుడు... వందల నుంచి వేలాది రూపాయలు ప్రజల నుంచి పిండుకున్నారు.



(రాయచోటి-ఆంధ్రజ్యోతి): ఎన్నికలకు ముందు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసిన జగన్‌రెడ్డి.. తాము అధికారంలోకి వస్తే.. కరెంటు బిల్లులు ఒక రూపాయి కూడా పెంచమని ప్రజలకు హామీ ఇచ్చాడు. అయితే తన ఐదేళ్ల పాలనలో ఇప్పటికి దాదాపు 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలను ఎడాపెడా బాదేశాడు. 2019లో ఉన్న విద్యుత్ చార్జీలను, ఇప్పటి చార్జీలను పరిశీలిస్తే సుమారు 100 శాతం (కొన్నిసార్లు మూడు వందల శాతం) కంటే ఎక్కువే ఇప్పుడు పెరిగాయి. 2019లో మినిమం చార్జీ రూ.120 ఉంటే అది ఇప్పుడు రూ.250 నుంచి రూ.400 వరకు ఉంటోంది. ట్రూ అప్ చార్జీలు, అదనపు డిపాజిట్ చార్జీలు అదనంగా వసూళ్లు చేస్తున్నారు. దీంతో సామాన్యునికి కరెంటు బిల్లులు తలకు మించిన భారంగా మారాయి. బిల్లులు వేయడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం పాటిస్తున్న విధానం లోపభూయిష్టంగా ఉందనే ఆరోపణలు ఉన్నాయి. 400 యూనిట్ల పైన విద్యుత్ వినియోగించే వినియోగదారులందరికీ ఒకటే స్లాబ్.. అయితే. ఈ ప్రకారమే బిల్లులు అందరికీ సమానంగా రావడం లేదు. గత ఐదేళ్లలో జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీల వల్ల సామాన్య పేద ప్రజల నెత్తిన వేల కోట్లు భారం పడిందనే చెప్పవచ్చు.

యథేచ్ఛగా దోపిడీ

సాధారణంగా ఏ నెలలో వినియోగించిన విద్యుత్‌ను బట్టి ఆ నెలకు విద్యుత్ బిల్లులు రావాలి. అయితే జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మనకు సంబంధం లేకపోయినా. (మనం ఆ విద్యుత్ వాడుకోకపోయినా) ఏవేవో సర్దుబాట్లు పేరుతో మన నుంచి బిల్లుల రూపంలో వసూళ్లు చేస్తున్నారు. 2023 ఏప్రిల్ నుంచి రాష్ట్రంలో విద్యుత్ కొనుగోలు సర్దుబాటు పేరుతో వసూళ్లు చేస్తున్నారు. ఇప్పటికే అనేక రకాల వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి బతకడమే కష్టంగా ఉంటున్న సమయంలో ఇది పేదలపై మరింత భారమే.. ఇవే కాకుండా ఫిక్స్‌డ్ చార్జీలు, విద్యుత్ డ్యూటీ, సర్‌చార్జ్, కస్టమర్ చార్జీలతో పాటు ఇతర అనేక చార్జీలు అంటూ వినియోగదారుల నుంచి దోపిడీ చేస్తోంది. సంవత్సరం మొత్తం విద్యుత్ వినియోగం సగటుపైన కాకుండా అత్యధిక యూనిట్లు వినియోగం చేసిన నెల చూపి సగటు కంటే.. ఎక్కువ వినియోగం చేసినట్లు.. అదనపు డిపాజిట్లు వసూళ్లు చేస్తున్నారు. ఇది ఖచ్చితంగా విచ్చలవిడి దోపిడీనే అని వినియోగదారులు వాపోతున్నారు. ఇది చాలదన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం అప్రకటిత కరెంటు కోతలు విధిస్తోంది.



టీడీపీ హయాంలో మినిమం చార్జీ వచ్చేది..



టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇంటిలో ఎన్ని లైట్లు వేసినా.. మినిమం చార్జీ రూ.120 నుంచి రూ.130 వచ్చేది. ఇప్పుడు ఒక ఫ్యాన్, టీవీ, ఒక లైటు ఉన్నా.. రూ.250 నుంచి 400 వరకు వస్తోంది. పలు రకాల చార్జీల పేరుతో అదనంగా మనకే తెలియకుండా.. బిల్లు వసూలు చేస్తున్నారు. కరెంటు బిల్లు చూస్తే షాక్ కొడుతోంది. ఈ ప్రభుత్వం ఎప్పుడు పోతుందా? అని ఎదురు చూస్తున్నాము.

- ఎన్.మంజునాథ, నవాబుకోట, పెద్దతిప్పసముద్రం

కరెంటు చార్జీలు విపరీతంగా పెరిగాయి..



గత ఐదేళ్లుగా కరెంటు చార్జీలు విపరీతంగా పెరిగాయి. గతంలో రూ.200 వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు రూ.450 వరకు వస్తోంది. దీంతో బిల్లులు కట్టలేకున్నాం. చాలా ఇబ్బందిగా ఉంది. దీనికి తోడు ఎప్పుడు పడితే అప్పుడు కరెంటు పోతోంది.

- శ్రీపతి, ఉప్పరపల్లె, నిమ్మనపల్లె

షాక్ కొడుతున్న కరెంటు బిల్లులు



- జనార్ధన్‌రెడ్డి, కొండ్రెడ్డిగారిపల్లె, గాలివీడు

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు కరెంటు బిల్లుల రూపంలో షాక్ తగిలింది. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నా ఇంటికి రూ.80 నుంచి రూ.100లోపు కరెంటు బిల్లు వచ్చేది. ఇప్పుడు రూ.500పైనే ఒక్కోసారి వస్తోంది. మా ఇంట్లో రెండు ట్యూబ్‌లైట్లు ఉన్నాయి. వాషింగ్ మిషన్లు, కూలర్లు లేవు. అయినా రూ.500కు తగ్గకుండా కరెంటు బిల్లు వస్తోంది. ఈ ప్రభుత్వం వివిధ రకాల చార్జీల పేరుతో బిల్లులు పెంచుకుంటూ వెళ్తోంది. దీనివల్ల పేదలు బిల్లులు చెల్లించలేకున్నారు.

విద్యుత్ చార్జీలు భరించలేకున్నాం..



ప్రస్తుతం విద్యుత్ చార్జీలు సామాన్యులు భరించలేకుండా ఉన్నాయి. గత ఐదేళ్ల నుంచి ఈ భారం మరింత పెరిగింది. దీనికి తోడు మధ్యలో ట్రూఅప్ చార్జీలు, అపరాధ రుసుములంటూ.. మరింతగా బాదుతున్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. దీనికితోడు అదనపు భారాన్ని మోయాల్సి వస్తోంది. చాలీచాలని ఆదాయంతోనే.. జీవితాన్ని నెట్టుకొస్తున్న మాలాంటి మధ్యతరగతి కుటుంబాల పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. తాము అధికారంలోకి వస్తే.. ప్రజలకు ఇబ్బందులు ఉండవని వైసీపీ నాయకులు చేసిన హామీలు గాలిలో కలిసిపోయాయి.

- గుదిటి గురుస్వామి, కోన, కలకడ

సామాన్యులకు విద్యుత్ బిల్లులు గుదిబండలే..



గత ఐదు సంవత్సరాల కాలంలో పదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచారు. గతంలో రూ.120 ఉండే బిల్లులు.. ఇప్పుడు రూ.450 నుంచి 500 వరకు వస్తోంది. సామాన్యులు విద్యుత్ బిల్లులు చెల్లించలేకున్నారు. ఈ ప్రభుత్వం కరెంటు బిల్లుల పేరుతో ప్రజల నుంచి విపరీతంగా దోచేస్తోంది. రైతులకు కూడా ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. అయితే మోటార్లకు మీటర్లు బిగించి.. ఎక్కువ బిల్లులు వసూలు చేయాలని చూస్తోంది.

- తుమ్మల రమేశ్, ఈడిగపల్లె, వీరబల్లి

రేపు కలికిరిలో సీఎం జగన్ ఎన్నికల సభ

కలికిరి, ఏప్రిల్ 28: సీఎం జగన్ ఈనెల 30వ తేదీ మంగళవారం కలికిరి రానున్నారు. కలికిరి నాలుగు రోడ్ల కూడలిలో జరిగే ఎన్నికల ప్రచార సభలో పాల్గొననున్నారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు ఆయన హెలికాప్టర్‌లో ఇక్కడికి రానున్నారు. కలకడ మార్గంలోని అంకాలమ్మ ఆలయం ఎదురుగా పొలంలో హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం ఎస్పీ కృష్ణారావు, రాయచోటి డీఎస్పీ మహబూబ్ బాషా హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. జగన్ సభ సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపుపై కలికిరి ఇన్‌స్పెక్టర్ మోహన్‌కు పలు సూచనలిచ్చారు.



హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ కృష్ణారావు

టీడీపీ నాయకులపై రాళ్ల దాడి అమానుషం

- మంత్రి పెద్దిరెడ్డి ప్రోద్బలంతో టీడీపీ నేతలపై హత్యాయత్నం కేసులు
- రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు


రాయచోటిటౌన్, ఏప్రిల్ 28: పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలం, బోయకొండ ఆర్చి వద్ద వైసీపీ నేతలు లడ్డూల రమణ, రఘుపతి, శ్రీనివాస్ నాయుడు, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి తదితరులు టీడీపీ మండల అధ్యక్షుడు రమేశ్‌రెడ్డిపై రాళ్ల దాడికి పాల్పడడం పిరికిపంద చర్య అని టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్ మోహన్‌రాజు అన్నారు. ఆదివారం ఆయన రాయచోటి రాయచోటి పట్టణంలో మీడియాతో మాట్లాడుతూ దాడి జరుగుతున్న తరుణంలో అడ్డుకోబోయిన తెలుగుదేశం నాయకుల తలలపై బీరు బాటిల్స్‌తో దాడి చేస్తూ రాడ్లతో కారు అద్దాలు ధ్వంసం చేస్తూ దాడులకు తెగబడ్డారని, ఇటువంటి దాడులతో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరన్నారు. కొండమర్రి గ్రామంలో ఎన్నికల ప్రచారం ముగించుకుని టీడీపీ కార్యకర్త జన్మదిన వేడుకలు ముగించుకుని వస్తుండగా వైసీపీ నేత లడ్డుల రమణ కారును అడ్డగించి మా పంచాయతీకి ఎందుకు వచ్చావు. ఎంత ధైర్యం అంటూ బూతులు తిడుతూ రాళ్లు, రాడ్లతో వారిపై దాడులు చేయడం పిరికిపింద చర్య అన్నారు. అధికార మదంతో మా నాయకులపై దాడి చేయడమే కాకుండా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రోద్బలంతో తెలుగుదేశం పార్టీ నేతలపై 307 సెక్షన్ కింద కేసులు నమోదు చేస్తున్నారని, దీనిని ప్రజలు ఆలోచించాలని జగన్‌మోహన్‌రాజు కోరారు. దాడులకు తగిన మూల్యం చెల్లించక తప్పదని, వైసీపీ మునిగిపోయే నావ అని జగన్ మోహన్‌రాజు జోష్యం చెప్పారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చమర్తి జగన్‌మోహన్‌రాజు

మందు బాబోయ్.. మందు..!

- జేబ్రాండ్ కోసం..పరుగో పరుగో
- షాపుల ముందు క్యూ కడుతున్న మద్యం ప్రియులు..
- మధ్యాహ్నానికే షాపుల మూత
- బార్లలో బాదుడే.. బాదుడు..



మదనపల్లె, ఏప్రిల్ 28: మదనపల్లెలో మద్యం ప్రియులు పడరాని పాట్లు పడుతున్నారు. ఉదయం 11 గంటలకు దుకాణాలు తెరుస్తుండగా, అరగంట ముందే ప్రభుత్వ మద్యం దుకాణం ముందు పడిగాపులు కాస్తూ దుకాణం తెరవగానే క్యూ కడుతున్నారు. మంచి బ్రాండ్‌ల కంటే చీప్ కోసం ఎగబడేవారే ఎక్కువగా కనిపిస్తున్నారు. కావాల్సిన బ్రాండ్, క్వాలిటీ, స్కాచ్‌లు లేకపోవడంతో ఉన్నదాంతోనే సర్దుకుపోదాం అనే రీతిలో కొందరు మధ్య, ఎగువ తరగతి మద్యం ప్రియులు కూడా బారులు తీరుతున్నారు. ఎన్నికల వేళ విచ్చలవిడి మద్యం అమ్మకాలకు ఎన్నికల కమిషన్ ఆంక్షలతో అడ్డుకట్ట వేయడంతో మద్యప్రియులకు అగచాట్లు తప్పడం లేదు. దీంతో ఉన్న స్టాకు గంటల వ్యవధిలోనే అమ్ముడుపోవడం లేక అధికార పార్టీ నాయకులు తరలించుకుపోతున్నారు. తర్వాత మద్యం దుకాణాలు ఖాళీ కావడమో లేక టార్గెట్ పూర్తి కావడంతో తర్వాత మూత పడుతున్నాయి. దీంతో క్వాలిటీ మందును పక్కన పెడితే చీప్ కూడా దొరకడం కష్టమవుతోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ వివిధ పనులు చేసి అలసిపోతున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలు, కూలీలు, కార్మికులు చుక్క వేసి కాస్త సేద తీరే అవకాశం లేకుండాపోతోందని వాపోతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకునే పనికి వెళ్లినా, వెళ్లకపోయినా మద్యాన్ని అందుబాటులో ఉంచుకోవడానికి వారు నానా అవస్థలు పడుతున్నారు. గతంలో అయితే ఉదయం 11 నుంచి రాత్రి 9 గంటల వరకూ దుకాణాలు ఉండేవి. ఆ సమయంలో ఎప్పుడు కావాలంటే అప్పుడే దుకాణంలో తెచ్చుకునే అవకాశం ఉండేది. ప్రస్తుతం ఎన్నికల వేళ ఆ విధానానికి ఎన్నికల కమిషన్ అడ్డుకట్ట వేసింది.

మదనపల్లె మద్యం గోదాము పరిధిలోని మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు, పుంగనూరు, పలమనేరులో 68 మద్యం దుకాణాలు ఉన్నాయి. వీటిలో మదనపల్లెలోనే పది షాపులు, నాలుగు బార్లు ఉన్నాయి. ఈ షాపుల్లో గతంలో వస్తున్న క్వాలిటీ మందులు కంటికి కనిపించవు. అన్నీ జేబ్రాండు మందులే దర్శనమిస్తున్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకూ అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పట్టణం, పల్లెల్లో ప్రచారానికి వెళ్తున్నారు. అటు ఓటర్లను, ఇటు కార్యకర్తలను మందుతో ప్రలోభాలకు గురిచేసే అవకాశం ఉండటాన్ని గుర్తించి గతేడాది ఇదే నెలలో, ఇదే రోజు ఆ దుకాణంలో ఎంత స్టాకు అమ్మకాలు జరిగాయో, దానిపైన 30 శాతం అదనంగా అమ్ముకునే వెసులుబాటు ఎన్నికల కమిషన్ కల్పించింది. దీంతో ఆ లక్ష్యం మేరకు అమ్మకాలు చేపట్టి, తర్వాత దుకాణాలను మూసేస్తున్నారు. ఈ క్రమంలో మద్యానికి డిమాండ్ ఏర్పడింది. అందుకే దుకాణం తెరవగానే మద్యం ప్రియులు తమకు కావాల్సిన బ్రాండుకోసమో లేక తమ స్థాయికి తగిన రేటు మద్యం కోసం పరుగులు తీస్తున్నారు. షాపుల ముందు క్యూ కడుతున్నారు. పట్టణంలోని నీరుగట్టువారిపల్లె, రామారావు కాలనీ, రింగురోడ్డు, అవెన్యూరోడ్డు, చిత్తూరు బస్టాండు, బెంగళూరు రోడ్డు, తిరుపతి రోడ్డులోని దుకాణాలు రద్దీగా ఉంటున్నాయి.

ప్రభుత్వ మద్యం దుకాణంలో కావాల్సిన బ్రాండ్ లేక, సకాలంలో అక్కడికి వెళ్ల లేకపోయిన మద్యం ప్రియులు బార్లను ఆశ్రయిస్తున్నారు. అక్కడ పర్యవేక్షణ, ధరల నియంత్రణ లేకపోవడంతో ఇష్టానుసారం అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. షాపులో ఏదైనా క్వార్టర్ బాటిల్ రూ.250 అయితే, బార్‌లో రూ.450-500 వరకు విక్రయిస్తున్నారు. షాపుల తరహాలోనే అక్కడ కూడా స్టాకుపై నియంత్రణ ఉండటంతో వారికి కలిసొస్తోంది. మదనపల్లెలో ఆర్టీసీ బస్టాండు, గాంధీ రోడ్డు, ఎన్టీఆర్ సర్కిల్, నీరుగట్టువారిపల్లెలో మొత్తం నాలుగు బార్లు ఉన్నాయి. ఎక్కడికెళ్లినా ఇదే పరిస్థితి ఉందని మందుబాబులు వాపోతున్నారు. పట్టణం ప్రభుత్వ మద్యం దుకాణాలు అందుబాటులో ఉంటే ఒకరేటు, అవి మూత పడితే, ఒకరేటు, రాత్రివేళలో మరో ధరకు విక్రయాలు చేపడుతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే..రూ.లక్షలు కాదు..కోటికిపైగా ప్రభుత్వానికి సొమ్ములు చెల్లించామని..ఇచ్చేదే కొంత స్టాకు అయితే, అక్కడ పనిచేసే మనుషులు, కిచెన్, హోటల్ చార్జీలు ఎలా భరించాలని చెబుతున్నారు. ఇక్కడి ధరను భరించలేని వారు సరిహద్దులోని కర్ణాటకకు, అక్కడికి వెళ్లినా అంత ఖర్చు పెట్టి మద్యం తాగలేని మద్యంప్రియులు నాటుసారా ఆశ్రయిస్తున్నారు.



నీరుగట్టువారిపల్లెలోని వైన్‌షాపు ముందు క్యూ కట్టిన మద్యం ప్రియులు

ప్రైవేటు విద్యాసంస్థలకు న్యాయం చేస్తాం

- రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి

రాయచోటిటౌన్, ఏప్రిల్ 28: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రైవేటు విద్యాసంస్థలకు న్యాయం చేస్తామని మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంట్ కూటమి అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాయచోటి పట్టణ పరిధిలోని మదనపల్లె రోడ్డులో గల అజయ్ రెసిడెన్సీలో ప్రైవేటు విద్యాసంస్థల జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన విద్యా సదస్సులో ఆయనతో పాటు రాయచోటి అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం ఎదుగుదలలో ఉపాధ్యాయులదే ప్రముఖ పాత్ర అన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రైవేటు విద్యా సంస్థలకు తీరని అన్యాయం చేసిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్, ఉపాధ్యాయులందరినీ అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ప్రైవేట్ టీచర్స్ నాన్ టీచింగ్ స్టాఫ్ అందరికీ ప్రభుత్వ ఇళ్లను మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ప్రైవేటు విద్యాసంస్థలు లేకపోతే విద్యారంగమే కూలిపోయే పరిస్థితి ఉందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రాగానే ప్రైవేటు విద్యా సంస్థల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని, రాజంపేట పార్లమెంటరీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిలను అత్యధిక మెజారీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి ప్రైవేటు విద్యాసంస్థల యజమానులకు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని కోరారు. సదస్సులో ప్రైవేట్ స్కూల్స్, కళాశాలల కరస్పాండెంట్స్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, చిత్రంలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



సదస్సుకు హాజరైన ప్రైవేటు స్కూల్స్ కళాశాల యజమానులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది

అసెంబ్లీలో మీ గొంతుకనవుతా...

- గ్రామాల్లో సుగవాసి సుడిగాలి ప్రచారం
- అడుగడుగునా నీరాజనాలు

రాజంపేట, ఏప్రిల్ 28 : మీ గొంతుకనై అసెంబ్లీలో మీ గళాన్ని వినిపిస్తూ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని, నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటన చేయడంతో రాజంపేటలో టీడీపీ విజయం ఖాయమైందని రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం అన్నారు. మండలం మిట్టమీద పల్లె పంచాయతీ, మేకావారిపల్లె పంచాయతీ చుట్టుపక్కల పది గ్రామాల్లో ఆదివారం నియోజకవర్గ నేత పోలి సుబ్బారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, తానా మాజీ అధ్యక్షుడు వేమన సతీష్‌లతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. మండ ల టీడీపీ మాజీ అధ్యక్షుడు పొందూరు కొండయ్యనాయుడు, ఎంపీ టీసీ మాజీ సభ్యుడు గుడారు సుబ్రమణ్యంనాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు గన్నె సుబ్బనరసయ్యనాయుడు, మహిళా జిల్లా మాజీ అధ్యక్షురాలు పత్తిపాటి కుసుమకుమారితో పాటు పెద్దఎత్తున మహిళ లు సుగవాసి బాలసుబ్రమణ్యంకు స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట ప్రజల మనోభావాలను తాను విన్నవించిన వెంటనే టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తానని ప్రకటించడం, మెడికల్ కళాశాలను తెప్పిస్తానని చెప్పడం, అన్నమయ్య, పింఛా ప్రాజెక్టులు పునర్నిర్మిస్తామని చెప్పడంతో రాజంపేటలో విజయం ఖాయమైంద న్నారు. ప్రతి ఒక్కరూ ఈ ఉత్తేజంతో టీడీపీని అధికారంలోకి తీసుకువస్తే రాజంపేట అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నా రు. మీ గొంతుకనై అసెంబ్లీలో మీ గళాన్ని వినిపిస్తూ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానన్నారు. నియోజక వర్గ టీడీపీ నాయకులు పోలి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాజం పేటలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం భారీ మెజారిటీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరూ ప్రతిన బూనారన్నారు. బీ జేపీ ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్ రెడ్డిని కూడా అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. తానా మాజీ అధ్యక్షుడు వేమన సతీష్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, రాజంపేట మండల మాజీ ఉపాధ్యక్షుడు నాగా సుధాకర్ రెడ్డి, మండల టీడీపీ మాజీ ఉ పాధ్యక్షుడు బాపనయ్యనాయుడు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మహేష్‌నాయుడు, వెంకటేశ్వర్లనాయుడు, నాగేశ్వర నాయు డు, సురేంద్ర నాయుడు, కావుటూరు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కావుటూరి సుబ్రమణ్యంనాయుడు (మణి), గుడారు విష్ణువర్ధన్ నాయుడు, మేకా రమణనాయుడు తదితరులు మాట్లాడుతూ రాత్రింబవళ్లు కష్టించి సుగవాసి బాలసుబ్రమణ్యం, నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుం టామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు వాణి, దంతవైద్యుడు నవీన్, తెలుగు యువత నాయకులు చంద్రబాబునాయుడు, గంప శివ, రీజెన్సీ నలంద కళాశాల సీఈవో గుడారు విజయచందు, సానిపాయి సర్పంచ్ ఆంజనేయులు, చంగయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.



సుగవాసిబాలసుబ్రమణ్యం, సుబ్బారెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు

సుగవాసి, పోలి సుబ్బారెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిక



తెలుగుదేశం పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ రెడ్డయ్యనాయుడు తదితరులు

రాజంపేట, ఏప్రిల్ 28: టీడీపీ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాల సుబ్రమణ్యం, టీడీపీ నియోజకవర్గ నేత పోలి సుబ్బారెడ్డి సమక్షంలో మిట్టమీదపల్లె గ్రామ మాజీ సర్పంచ్ రెడ్డయ్యనాయుడు ఆధ్వర్యంలో సుమారు 50 మంది తెలుగు దేశం పార్టీలో చేరారు. వీరికి సుగవాసి సుబ్రమణ్యం, పోలి సుబ్బారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుగవాసి బాలసుబ్రమణ్యం, సుబ్బా రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ రెడ్డయ్యనాయుడుతో పాటు పలు వురు నేతల, కార్యకర్తల సేవలను తెలుగుదేశం పార్టీ ఉపయోగించుకొని రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందుతామని తెలిపారు. రాజంపేటలో అందరూ కలి సికట్టుగా టీడీపీని భారీ మెజారిటీతో గెలిపించి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి ని చేసుకోవాలని, బీజేపీ ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించి కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని మూడవ సారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

'ఎన్‌డీఏ అభ్యర్థుల విజయం ఖాయం'



నాగిరెడ్డిపల్లె పంచాయతీలో ప్రచారం చేస్తున్న నాయకులు

నందలూరు, ఏప్రిల్ 28: ఎన్‌డీఏ విజయం ఖాయమని ఆర్టీసీ రీజియన్ మాజీ ఛైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, టీడీపీ నాయకులు సుగవాసి సుధాకర్ స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అరవపల్లె, బజారు, గాంధీనగర్, తోటపాలెం, గ్రౌండ్, రైల్వేక్వార్టర్స్ తదితర ప్రాంతా లలో ప్రచారం నిర్వహించారు. రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కమలం గుర్తుకు, సుగవాసి బాలసుబ్రమణ్యం సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ముత్తు మారెమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. మండల టీడీపీ అధ్యక్షుడు జంగంశెట్టి సుబ్బయ్య, బీజేపీ రాజంపేట అసెంబ్లీ కో-కన్వీనర్ డాక్టర్ అరిగె రాంప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు ఎద్దల విజయసాగర్, నాగిరెడ్డిపల్లె సర్పంచ్ సూర్యనారాయణ, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర నాయకులు నాయకులు షబ్బీర్ అహమ్మద్, సయ్యద్ అమీర్, జంగంశెటిత్త సుబ్రమణ్యం, బీజేపీ ఓబీసీ నాయకులు హిమగిరినాథ్, టీడీపీ నాయ కులు మోడపోతుల రాము, సురేష్, నారపుశెట్టి శివయ్య, అసెంబ్లీ విస్తారక్ ఆది నారాయణ, మండెం నాగేంద్ర, మురళి తదితర నాయకులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

గ్రామాల్లో టీడీపీకి విశేష ఆదరణ



టీడీపీకి మద్దతు తెలుపుతున్న బీసీ నాయకులు

ఒంటిమిట్ట, ఏప్రిల్ 28 : గ్రామీణ ప్రాంతాల్లో టీడీపీకి మద్దతు లభిస్తుండటంతో టీడీపీ నాయకుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. .ఆదివారం మండలంలోని కుడమలూరు రాచగుడిపల్లి గ్రామాల్లో టీడీపీ మండల ఇన్‌చార్జి సుగవాసి శ్రీనివాసులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సుగవాసి బాలసుబ్రమణ్యం, కిరణ్‌కుమార్‌రెడ్డి ఓటు వేయాలని అభ్యర్థించారు. వైసీపీ అరాచక పాలన పోవాలంటే టీడీపీకి ఓటు వేసి ఆదరించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు వెంకట నరసయ్య, గజ్జల నరసింహారెడ్డి, కరెంటు రమణ, అడ్వకేటు రామదాసు, బొబ్బిలి రాయుడు, మామిళ్ల ఈశ్వరయ్య, కట్టా నారాయణ, నల్ల రమణ, చింతగింజల సుబ్రమణ్యం, బోడగల చంద్ర, బీజేపీ నాయకులు బాలరాజ్, శివరాజు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



బైక్‌లపై ప్రచారానికి వెళుతున్న సుగవాసి సుబ్రమణ్యం, వేమన సతీష్, ప్రసాద్‌బాబు

బైక్‌లపై సుగవాసి సోదరుల సుడిగాలి పర్యటన

రాజంపేట, ఏప్రిల్ 28 : ఇక ఎన్నికల సమయం ముంచుకొస్తుండటంతో రాజంపేట టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ఆయన సోదరుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు ప్రచారం వేగమందుకుంది. కొన్ని చోట్ల ఇంటింటి ప్రచారాలు, మరికొన్ని చోట్ల ర్యాలీలు, అంతర్గత చర్చలు, పొత్తులు, ఇతర పార్టీల నేతల చేరికలు ఇలా అనేక కార్యక్రమాలు ఉండటంతో వారు నిద్రాహారాలు మాని ప్రచారంలో మునిగితేలుతున్నారు. రాజంపేటలో ఆదివారం సండే స్పెషల్ ధమాకా అంటూ ఉదయం 6 గంటల నుంచే ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ప్రచారం మొదలు పెట్టి రాత్రివరకు కొనసాగించారు. మిట్టమీదపల్లె, మేకవారిపల్లె చుట్టుపక్కల 10 గ్రామాలను చుట్టేశారు. పలువురిని టీడీపీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా మోటారు సైకిళ్లపై కూర్చొని టీడీపీ జెండా ఎత్తి తానా మాజీ అధ్యక్షుడు వేమన సతీష్‌తో కలిసి సుగవాసి బాలసుబ్రమణ్యం టీడీపీ క్యాడర్‌ను ఉత్తేజ పరిచారు. బాలసుబ్రమణ్యం సోదరుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు, సుండుపల్లిలోని అనేక గ్రామాలలో మండుటెండను సైతం లెక్కచేయకుండా మోటారు సైకిళ్లపై ఎక్కి ఆయా గ్రామాలకు వెళ్లి ప్రచారం నిర్వహించారు.

అభివృద్ధి నిరోధకుడు జగన్

- టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం



అరుణ్‌కుమార్‌కు టీడీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సుగవాసి బాలసుబ్రమణ్యం

సుండుపల్లె, ఏప్రిల్ 28: అభివృద్ధి నిరోధకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని రాజంపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలసుబ్రమణ్యం అన్నారు. ఆదివారం సుండుపల్లె మండలం జీ. రెడ్డివారిపల్లె పంచాయతీకి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు అరుణ్‌కుమార్‌పై టీడీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరాచక ప్రభుత్వానికి కాలం చెల్లిందన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసమే రాజంపేట నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుంచి వైసీపీ నాయకులు టీడీపీలో చేరుతున్నారన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నట్లు వివరించారు. రాజంపేట ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేశ్‌నాయుడు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అరాచక ప్రభుత్వానికి కాలం చెల్లింది

- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ప్రసాద్‌బాబు

సుండుపల్లి, ఏప్రిల్ 28 : అరాచక ప్రభుత్వానికి కాలం చెల్లిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని రాయవరం గ్రామ పంచాయతీ జంగంపల్లి నుంచి ఆయన ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. మృదుస్వభావి బాలసుబ్రమణ్యంను గెలిపిస్తే ప్రజా సమస్యలపై తిరుగులేని పోరాటం చేస్తారని ఓటర్లకు తెలియజేశారు. తమ కుటుంబం కొన్ని దశాబ్దాల నుంచి సుండుపల్లి మండల ప్రజల సహకారంతో రాజకీయంగా అన్ని రంగాల్లో రాణిస్తోందన్నారు. ప్రస్తుతం టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు ఆయనకు రాజంపేట నుంచి పోటీ చేసే అవకాశాన్ని కల్పించా రన్నారు. మండల అధ్యక్షుడు రెడ్డప్ప, టీడీపీ సీనియర్ నాయకులు చప్పిడి రమేష్‌నాయుడు, వేములయ్య, మాలేపాటి సురేష్‌నాయుడు, మాజీ మండ లాధ్యక్షుడు శివారెడ్డి, చంద్రశేఖర్‌రాజు, ఫయాజ్, బీసీ నాయకులు సురేష్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్, జనసేన మండల మహిళా నాయకురాలు రెడ్డిరాణి, పెద్ద సంఖ్యలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రసాద్‌బాబుకు స్వాగతం పలుకుతున్న రాయవరం గ్రామస్తులు

తాళ్లపాకలో టీడీపీ, జనసేన ఇంటింటి ప్రచారం



ప్రచారంలో కొండూరు శరత్‌కుమార్‌రాజు, యల్లటూరు శ్రీనివాసరాజు

రాజంపేట టౌన్, ఏప్రిల్ 28 :రాజంపేట మండలం తాళ్ల పాకలో జనసేన, బీజేపీ నా యకులు ఆదివారం ఇంటిం టి ప్రచారం నిర్వహించారు. జనసేన పార్టీ సమన్వయ కర్త యల్లటూరు శ్రీనివాస రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు శరత్‌కుమార్‌రాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించా రు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాల న్నారు. జనసేన పార్టీ నాయకులు సింగంశెట్టి నరేంద్ర, ఉపసర్పంచ్ బాలరాజు సుమన్, కొండూరు విశ్వనాధరాజు, కుమార్, ఆకులచలపతి, సుబ్బరాజు, యల్లమరాజు, వెంకటేశ్వరరాజు, బాలసాయి, పూలమురళి, జవ్వాజి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ నాయకులకు ఘన స్వాగతం పలుకుతున్న కార్యకర్తలు

ఓటుతో వైసీపీ నేతలకు బుద్ధి చెప్పండి

సిద్దవటం, ఏప్రిల్ 28 : మండలం లోని బొగ్గిడివారిపల్లె గ్రామ పంచాయతీలోని నిర్మల్‌గిరి కాలనీ, చాముండేశ్వరిపేట గంగానగర్, కుమ్మరినాయనపల్లెల్లో ఆదివారం టీడీపీ అభ్యర్థి సోదరుడు సుగ వాసి జానకిరామ్, నాయకుడు కుప్పాల వెంకటసుబ్బయ్య సీనియర్ నేతలు హరిప్రసాద్, సుగవాసి శ్రీనివాసులు, జనసేన నాయకులు అతికారి కృష్ణ, మాజీ ఎమ్మెల్సీ తనయుడు విష్ణుస్వరూప్ ప్రచారం చేశారు. ఓటుతో ప్రతి ఒక్కరూ వైసీపీ పాలకులకు బుద్ధి చెప్పాలని సూచించారు. ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డిని, ఎమ్మెల్యే సుగవాసి బాలసుబ్రమణ్యంకు ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి గంజి సుబ్బరాయుడు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోనాల హరి, రాష్ట్ర పార్లమెంటు ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, కార్యదర్శి నాగమునిరెడ్డి, మాజీ ప్రిన్సిపాల్ రాజగోపాలయ్య, ఆసుపత్రి సలహా కమిటీ మెంబర్ మల్లు వెంకటసుబ్బారెడ్డి, మాజీ మార్కెట్ వైస్ ఛైర్మన్‌సత్యనారాయణరెడ్డి, పార్లమెంటు, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రాజశేఖర్ యాదవ్, రాజంపేట నియోజకవర్గ యువనాయకులు దారపునేని రాజా నాయుడు, వాణిజ్య అధికార ప్రతినిధి, చలపాటి చంద్ర, అసెంబ్లీ అధికార ప్రతినిధి రామ్మోహన్‌నాయుడు, పాలకొండయ్య, సిద్దారెడ్డి, ప్రసాద్‌నాయుడు, జింక శివ, ఎన్‌డీఏ కూటమి సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కొత్త మేనిఫెస్టోలో యువతకు అన్యాయం



సమావేశంలో మాట్లాడుతున్న అంకన్న

లక్కిరెడ్డిపల్లె ఏప్రిల్ 28: వైసీపీ కొత్త మేనిఫెస్టోలో యువతకు, విద్యార్థులకు అన్యాయం జరిగిందని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న ఆరోపించారు. ఆది వారం లక్కిరెడ్డిపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అమ్మఒడి 15 వేలు ఇస్తా మని చెప్పి, నాలుగేళ్లు 13 వేలు ఇచ్చి చేయి దులుపుకున్నాడన్నారు. కొత్త మేనిఫెస్టోలోని మాయమాటలు ప్రజలు నమ్మేస్థితిలో లేర న్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ ఎక్కడ నెరవేర్చారో చెప్పాలని ప్రశ్నించారు. వైసీపీ కార్యకర్తలను వలంటీర్లుగా నియమించుకొని 5 వేలు జీతమిచ్చి తమ పార్టీ ఉనికిని కాపాడు కుంటున్నాడన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నా ఒక్క పోస్టు భర్తీ చేసిన పాపాన పోలేదన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు నాయకులు రమణ, భాస్కర్, రవితేజ, రఫీ, సురేంద్ర, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయండి..

రైల్వేకోడూరు(రూరల్) ఏప్రిల్ 28: మేడేను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రాధాకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలోని కార్మిక వాడల్లో జెండా ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి టి.కృష్ణ, చైతన్య ఏఐటీయూసీ నియోజకవర్గ నాయకుడు పెనగలూరు మండల కార్యదర్శి సుబ్బరాయుడు, సీకే మూర్తి కుమారుడు సత్య పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

రాజంపేట టౌన్, ఏప్రిల్28 : రాజంపేట మండలం నూనెవారిపల్లె రోడ్డులోని తోటరామయ్య ఆసుపత్రిలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. తిరుపతికి చెందిన డాక్టర్ దారరెడ్డి వరప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో ఊపిరితిత్తులు, షుగరు, బీపీ, థైరాయిడ్, కిడ్నీ, మోకాళ్లనొప్పులు, నరాల బలహీనత తదితర వ్యాధులకు చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులతో పాటు బీజేపీ పార్లమెంటు అధ్యక్షుడు సాయిలోకేష్, కృష్ణ, పార్లమెంటు ఉపాధ్యక్షుడు మురళీరెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రాములవారి కల్యాణం

చిట్వేలి, ఏప్రిల్ 28 : శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సింగనమల వీధిలోని కోదండరామస్వామి ఆలయంలో కల్యాణోత్సవం నిర్వహించారు. ఉదయం అభిషేకాలు ప్రత్యేక పూజలు అనంతరం వేదమంత్రాల మధ్య కల్యాణం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. సాయంత్రం మేళతాళాలు మధ్య గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో యల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ

సుండుపల్లె, ఏప్రిల్ 28: మండల కేంద్రానికి సమీపంలోని చెన్నంశెట్టిపల్లెలోని నూతన ఆలయంలో ఆదివారం తెల్లవారుజామున యల్లమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఉదయాన్నే ధ్వజ ప్రతిష్ఠ, కలశ ప్రతిష్ఠ, కుంభాభిషేకం నిర్వహించారు. బండెన్నస్వామి ఆలయ పీఠాధిపతి పగడాల లక్ష్మిపతిస్వామి ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదానం చేశారు

వైభవంగా మారెమ్మ జాతర

పుల్లంపేట, ఏప్రిల్ 28: స్థానిక మెయిన్ రోడ్డులోని మారెమ్మ ఆలయంలో ఆదివారం తిరుణాల వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి మహిళలు ముద్దలు పెట్టి నైవేద్యం సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారిగ్రామోత్సవం నిర్వహించారు.

వెలిగల్లు నీటితో సస్యశ్యామలం చేస్తాం

- రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత జగన్‌దే..
- వైసీపీ ప్రభుత్వంపైకిరణ్‌కుమార్‌రెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి ధ్వజం



నూలివీడులో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు

గాలివీడు, ఏప్రిల్ 28: తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వెలిగల్లు ప్రాజెక్టు నుంచి తాగు, సాగునీరు అందజేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంటరీ బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. వారు ఆదివారం రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డితో కలిసి మండలంలోని నూలివీడు పంచాయతీకి చెందిన చిరసాని సురేంద్రారెడ్డి, హరినాథ్‌రెడ్డిలు ఇచ్చిన విందు కార్యక్రమానికి హాజరైన అనంతరం నాగూరువాండ్లపల్లె నుంచి ఆవులవాండ్లపల్లె వరకు రోడ్డు షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూలివీడులో ఏర్పాటు చేసిన ఎన్నికల సభలో వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని, అప్పుల్లో మాత్రం ముందంజలో ఉన్నదని విమర్శించారు. రాష్ట్రంలో అరాచకం తప్ప అభివృద్ధి లేదన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ నాయకులు ఇసుకను, మట్టిని దోచుకుని వారి సొంత ఆస్తులను పెంచుకున్నారని ధ్వజమెత్తారు. రెండు పర్యాయాలు గెలిచిన ప్రస్తుత ఎంపీని మీరు ఎప్పుడైనా చూశారా, మీ ప్రాంతంలో ఎప్పుడైనా ఆయన కనీసం పర్యటించారా అని ప్రశ్నించారు. ఈ ఐదేళ్ల కాలంలో ఈ ప్రాంతానికి వారు చేసింది శూన్యమని తెలిపారు. నరేంద్రమోడీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి పథంలో పయనించడంతో పాటు, ప్రపంచంలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాడని కొనియాడారు. ప్రజలకు ఉచితంగా బియ్యం ఇస్తున్నది కేంద్ర ప్రభుత్వమే తప్ప రాష్ట్ర ప్రభుత్వం కాదన్నారు. బీజేపీ ప్రభుత్వంలో ముస్లింల సంక్షేమానికి కృషి చేశామని వారు ఎలాంటి ఆందోళన చెందవల్సిన అవసరం లేదన్నారు. వారిని తాము అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. తాను అధికారం లోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యలను తీర్చడంతో పాటు వ్యవసాయ భూములకు సాగునీటి ని అందజేస్తామని మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి నాలుగు పర్యాయాలు గెలిచారని కానీ ఏనాడు కూడా ప్రజా సమస్యలను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు ఆయన నిర్వాకం వల్ల ఈ రోజు మండలంలో తీవ్ర మంచినీటి సమస్య ఏర్పడిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే వెలిగల్లు ప్రాజెక్టు నుంచి నూలివీడు, చీమచెరువుపల్లి, గుండ్లచెరువు తదితర గ్రామాల్లోని చెరువులకు, మిట్ట భూములకు సాగునీరు అందిస్తానని తెలిపారు. మండలాల పునర్విభజన జరిగితే నూలివీడును ప్రత్యేక మండలం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం మాజీ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గీదర ధర్మారెడ్డిలు ఇచ్చిన తేనేటి విందులో వారు పాల్గొన్నారు.

యండపల్లెలో వైసీపీ నేతలు టీడీపీలో చేరిక



టీడీపీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటిటౌన్, ఏప్రిల్ 28: మండల పరిధిలోని యండపల్లెకు చెందిన ప లువురు వైసీపీ నేతలు ఆదివారం టీడీపీలో చేరారు. నియోజకవర్గ వ్యా ప్తంగా వైసీపీ నుండి టీడీపీలోకి వల సలు కొనసాగుతున్న నేపథ్యంలో ఆదివారం రాయచోటి మండలంలోని యండపల్లె గ్రామ పంచాయతీలో వై సీపీకి చెందిన ముఖ్య నాయకులు పోలు రఘురాంరెడ్డి, పోలు సుబ్బారెడ్డి (పెయిడ్ సెక్రటరీ), మేఘనాథరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు. వీరితో పాటు వారి అనుచర వర్గ నాయకులు, గ్రామంలోని పలు కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. గడిచిన గత ఐదేళ్లలో ఈ ప్రాంత ంలో అభివృద్ధి కుంటుపడిందని, గ్రామాల్లో తాగునీటి సమస్య పెరిగిపోయిందని, పంచాయతీల్లో నిరుద్యోగ యువత పెరిగిందని ఈ సందర్భంగా వారు ఆక్షేపించారు.ఈ సమస్యలన్నీ పరిష్కారమవుతాయన్న ఉద్దేశంతో మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి నాయకత్వంపై నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వారుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ ముఖ్య నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బీసీలను అన్ని విధాలుగా ఆదుకుంటాం

- కురబల ఆత్మీయ సమావేశంలో నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



కిరణ్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న కురబ నేత మల్లెల శ్రీవాణి

రాయచోటిటౌన్, ఏప్రిల్ 28: కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే బీసీలను అన్ని వి ధాలా ఆదుకుంటామని మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్ల మెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కు మార్ రెడ్డి, రాయచోటి నియోజక వర్గ టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిలు అన్నారు. ఆది వారం సాయంత్రం రాయచోటి మదనపల్లె రోడ్డులో గల అజయ్ రెసిడెన్సీలో కురబ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో వారు మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం కురబలకు, బీసీలకు తీరని అన్యాయం చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీలకు అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాయచోటి అసెంబ్లీ స్థానం నుంచి తనను, కమలం గుర్తుపై ఓటు వేసి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురబల కులస్తులు, బీసీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నాదీ భరోసా : ముక్కా



ఎన్‌డీఏ కూటమి నాయకులకు భారీ గజమాలతో స్వాగతం పలుకుతున్న మంగంపేట నాయకులు

పెనగలూరు, ఏప్రిల్ 28: టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి నాదీ భరోసా అని రైల్వేకోడూరు టీడీపీ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జి కె.నాగేశ్వరరావు అధ్యక్షతన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి తీరిక లేకపోవడంతో పెనగలూరు మండల నాయకులు, కార్యకర్తలతో కొంత దూరం ఏర్పడిన మాట వాస్తవమేనన్నారు. టీడీపీని అంటిపెట్టుకొని, కష్టనష్టాలకోర్చి ఎదురొడ్డిన నాయకులు, కార్యకర్తలను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించబోనని అభయమిచ్చారు. అందరూ సమష్టిగా రైల్వేకోడూరు జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ విజయానికి కృషి చేద్దామని కోరారు. మంగళవారం నుంచి అరవ శ్రీధర్‌తో కలసి నిర్వహించనున్న ఇంటింటి ప్రచారంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ఇదిలా ఉండగా ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొత్తబాలకృష్ణ, పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షుడు రాంప్రసాద్ నాయుడు, మాజీ క్లస్టర్ ఇన్‌చార్జి పి.శివశంకర్, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి షామీర్, పార్లమెంటు ముదిరాజ సంఘం అధ్యక్షుడు ఎన్.యానాదయ్య, ఎన్‌ఆర్‌ఐ కె.నరసింహ నాయుడు, సీనియర్ నాయకులు మల్లయ్య, కత్తి సుబ్బరాయుడు, కొత్త పెద్దకృష్ణయ్య, రామాంజుల నాయుడు, కాకర్ల శివయ్యనాయుడు, కె.కళాచంద్ర, తోట పిచ్చయ్య, ఎస్.వెంకటేశ్వరరెడ్డి, ఫైనాన్స్ సుబ్బరాయుడు, యూనిట్ ఇన్‌చార్జిలు కె.శ్రీరామ్, ఓబిలి శ్రీనివాసులు, తుమ్మల రమ ఐయ్యనాయుడు, డాక్టర్ రామకృష్ణయ్య, వి.హరిప్రసాద్‌రెడ్డి, ఎన్.మురళి తదితరులు పాల్గొన్నారు.

కాగా పెనగలూరు గ్రామ ఉపసర్పంచ్ దేపూరు చిన్నవెంగలరెడ్డి సోదరుడు దేపూరు పెద్దవెంగల్‌రెడ్డి, ఓబిలి మాజీ సర్పంచ్ ఎస్.హబీబుల్లా ఆదివారం ముక్కా రూపానందరెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో సిద్దవరం మాజీ సర్పంచ్ ఎస్.వెంకటేశ్వరరెడ్డి, ఓబిలి మాజీ సర్పంచ్ బాబు, క్లస్టర్ ఇన్‌చార్జి కె.నాగేశ్వరనాయుడు, జిల్లా అధికార ప్రతినిధి కొత్తబాలకృష్ణ, ఎన్‌ఆర్‌ఐ కె.నరసింహులునాయుడులు పాల్గొన్నారు.

చిట్వేలి: అభివృద్ధి సంక్షేమమే ఎన్డీఏ ఎజెండా అని టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు హేమాంబరధరరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తుమ్మకొండ పంచాయతీలో ముక్కా సాయివికాస్‌రెడ్డి, ముక్కా శిరీష, కూటమి నేతలతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. జనసేన, బీజేపీ అభ్యర్థులకు ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కె.కె.చౌదరి, మాజీ ఎంపీపీ కట్టా గుండయ్య నాయుడు, టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

పుల్లంపేట: మండలంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఎన్‌డీఏ కూటమి ఆదివారం ప్రచారానికి శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కస్తూరి విశ్వనాథ నాయుడు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, పార్లమెంటరీ ఇన్‌చార్జి పోతుగుంట రమేష్‌నాయుడు, జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర ఆధ్వర్యంలో ప్రచారం ప్రారంభించారు. ముందుగా మండల పరిధిలోని కనకరుద్రమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రామసముద్రం పంచాయతీలోని కాపుపల్లి, అగ్రహారంలో ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి ఇంటింటికి వెళ్లి ఓటర్లను పలకరించి గ్లాసు గుర్తుకు, ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి కమలం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ముక్కా రూపానందరెడ్డి, కస్తూరి విశ్వనాథనాయుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త విశ్వేశ్వర నాయుడు, ఓబులవారిపల్లె మాజీ ఎంపీపీ తిరుపాలు కలిసి ప్రచారం చేశారు. జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్‌తో పాటు పంతగాని నరసింహప్రసాద్, నందవరం అజయ్‌బాబు, నియోజకవర్గ అబ్జర్వర్ హేమాంబరధర్‌రావు కూడా ప్రచారంలో ఓటర్లను కలిసి గ్లాసు గుర్తుకు ఓటు వేస్తే టీడీపీకి ఓటు వేసినట్లేనన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నేలపాటి రామచంద్ర నాయుడు, మండల ఇన్‌చార్జి ఆరే సుధాకర్ నాయుడు, లింగుట్ల వెంకటరమణ, పోలూరు కృష్ణమనాయుడు, విజయ్‌కుమార్‌చౌదరి, మండల ఉపాధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్‌నాయుడు, ముమ్మినేని విజయ్‌కుమార్ చౌదరి, జనసేన నాయకులు రమణ, బీజేపీ నాయకులు గండికోట రామకృష్ణయ్య, రంపాల శ్రీనివాసులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు(రూరల్): చంద్రబాబు అధికారంలో వస్తే అవ్వా తాతలకు రూ.4 వేలు పెన్షన్ నినాదంతో కూటమి నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. సూపర్ సిక్స్ డోర్ టు డోర్ ప్రచారంలో భాగంగా మైనార్టీ నేత పఠాన్ మౌలా ఆధ్వర్యంలో పట్టణంలోని వడ్డిపల్లె, గాంధీనగర్, ఉంగరాల నగర్‌లో రైల్వేకోడూరు కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

మంగంపేటలో నీరాజనాలు

ఓబులవారిపల్లె: మండలంలోని మంగంపేటలో ఎన్‌డీఏ అభ్యర్థి అరవ శ్రీధర్, జనసేన, బీజేపీ నాయకులతో కలసి ముక్కా కుటుంబం ఇంటింటి ప్రచారం నిర్వహించింది. ఎన్‌డీఏ అసెంబ్లీ అభ్యర్థి అరవ శ్రీధర్, ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం టీడీపీ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి కుటుంబం నియోజకవర్గ వ్యాప్తంగా ముమ్మరంగా ప్రచారం చేస్తోంది. ఈ సంద ర్భంగా జనసేన అభ్యర్థి శ్రీధర్, ముక్కా రూపానందరెడ్డి భార్య ముక్కా వరలక్ష్మి, కోడళ్లు స్థానిక నాయకులతో కలసి గ్రామాల్లో ఇంటింటికీ వెళుతూ టీడీపీ అమలు చేయబోయే పథకాలు వివరిస్తూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు. ముక్కా రూపానందరెడ్డి, వారి కుమారుడు సాయివికాస్‌రెడ్డి యువతతో స్థానిక సమస్యలపై ఆరా తీస్తూ, ఆయా సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. మంగం పేటలో టీడీపీ సీనియర్ నాయకులు కల్లా చలపతి, అనుమలగుండం చంద్రమోహన్, మాజీ వైస్ ఎంపీపీ గునిపాటి రాయుడు, మాజీ ఎంపీ రామయ్య కుమారుడు కిరణ్‌కుమార్, జనసేన, బీజేపీ నాయకులు గల్లా శ్రీనివాసులు, పులపత్తూరు రామ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలపై వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో వస్తున్న నాయకులకు భారీ ఎత్తున గజమాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు కస్తూరి విశ్వనాథనాయుడు, నాయుడోరి రమణ, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరాజు, అనితాదీప్తి, జనసేన నాయకులు మంగ రపు నరసింహ, గంగయ్య, బీజేపీ నియోజకవర్గం నాయ కులు చంగల్‌రాజు, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





చిట్వేలిలో ప్రచారం నిర్వహిస్తున్న ముక్కా సాయివికాస్‌రెడ్డి, శిరీష, కూటమి నేతలు,
పుల్లంపేటలో మహిళా ఓటర్లను అభ్యర్థిస్తున్న ముక్కా రూపానందరెడ్డి సతీమణి ముక్కావరలక్ష్మి



ఎన్‌డీఏ నాయకుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న రైల్వేకోడూరు టీడీపీ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి



రూపానందరెడ్డి ద్వారా టీడీపీ కండువా కప్పుకుంటున్న వైసీపీ నాయకుడు దేపూరు పెద్ద వెంగలరెడ్డి

ఆలస్యంగా బిల్లుల చెల్లింపులు

- ఆగిన అభివృద్ధి పనులు
- ముందుకు సాగని ఆటలు
- ప్రభుత్వ తీరుకు నిదర్శనంగా పునాదులు

కడప (ఎన్జీఆర్‌సర్కిల్), ఏప్రిల్ 28: ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే మానసిక ఉల్లాసం అవసరం. అది క్రీడల వల్లనే సాధ్యం. ఈ అంశాన్ని గుర్తించిన ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరినీ ఆరోగ్యంగా ఉంచాలనే ఆలోచనతో ఆడదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వైసీపీ పాలకులు గొప్పలు చెప్పుకొచ్చారు. ఊరూరా క్రీడ పోటీల పేరుతో నానా యాగీ చేశారు. కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి ప్రభుత్వం ఇచ్చేటువంటి ప్రైజ్‌మనీ కాకుండా తన సొంత నిధులు కూడా ఇచ్చి క్రీడాకారులను ప్రోత్సహిస్తామని ప్రకటించి.. తరువాత సొంత నిధులు ఇవ్వకపోడంపై క్రీడాకారుల నుంచి నిరసనకు దిగిన సంఘటన చోటు చేసుకుంది. ఇక శాశ్వతంగా క్రీడా అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరు పరిశీలిస్తే... పేరు గొప్ప ఊరు దిబ్బగా ఉన్నాయి. ఈ ప్రభుత్వ హయాంలో సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో క్రీడాభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోయిన పరిస్థితి నెలకొంది.



కమలాపురంలో అసంపూర్తిగా ఉన్న ఇండోర్ స్టేడియం

ఆగిన అభివృద్ధి పనులు



పోరుమామిళ్లలో పునాదులకే పరిమితమైన ఇండోర్ స్టేడియం

ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టరు పనులను నిలిపివేశారు. దీంతో అభివృద్ధి పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. జిల్లా కేంద్రంలో రూ.2కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన క్రీడా వికాస కేంద్రం పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. ఇక్కడ భవన నిర్మాణం పనులు శ్లాబ్ లెవెల్ వరకు పూర్తయ్యాయి. కాంట్రాక్టరుకు పార్ట్ బిల్లు ఆలస్యంగా చెల్లించడంతో పనులు నిలిపివేశారు. జిల్లా కేంద్రం తరువాత అతి పెద్ద పట్టణం ప్రొద్దుటూరు ఇక్కడ కూడా రూ.2కోట్ల అంచనాలతో క్రీడా వికాస కేంద్రం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటి వరకు 33.19 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చు చేసినట్లు తెలుస్తుంది. భవన నిర్మాణ పనులు స్లాబ్ వరకు వచ్చాయి. సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టరు పనులు నిలిపివేశారు. అదే విధంగా బద్వేలు నియోజకవర్గం పరిధిలోని పోరుమామిళ్లలో రూ.2కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన క్రీడా వికాస కేంద్ర నిర్మాణ పనులు పునాదులకే పరిమిత మయ్యాయి. 20.74 లక్షల రూపాయలు మాత్రమే ఇక్కడ ఖర్చు చేశారు. కాంట్రాక్టరుకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులను ఆపివేశారు. రూ.2కోట్ల అంచనాతో ఏర్పాటు చేసిన క్రీడా వికాస కేంద్రం నిర్మాణ పనులు కూడా ఆగిపోయాయి. ఇక్కడ ఇప్పటి వరకు 96.83 లక్షలు ఖర్చు చేశారు. కాంట్రాక్టరుకు పార్ట్ బిల్లు ఆలస్యంగా ఇవ్వడం వల్ల పనులు నిలిపివేశారు. జమ్మలమడుగు నియోజకవర్గ కేంద్రంలో రూ.2కోట్ల అంచనాతో చేపట్టిన క్రీడా వికాస కేంద్ర నిర్మాణ పనులు పూర్తయినా.. ప్రారంభానికి నోచుకోలేదు. ఇక ఎస్సీ కాంపోనెంట్ ప్లాను పనులు కూడా అంతంత మాత్రంగా సాగుతున్నాయి. జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 11 చోట్ల క్రీడా మైదాన పనులు 14.50 కోట్ల అంచనాతో రూపొందించారు. ఈ పనులను ఏపీ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్‌కు అప్పగించారు. అయితే ఇందులో రూ.3 కోట్ల అంచనాలతో ఆరు పనులు పూర్తి చేయగా, ఇప్పటికే ఐదు పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి.

శిక్షణా శిబిరాలు ప్రశ్నార్థకమే..

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టవలసిన వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు కూడా నిర్వహించడం ప్రశ్నార్థకంగా మారింది. ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారా లేదా అనేది అనుమానంగా ఉంది. నిబంధనల ప్రకారం మే 1వ తేదీ నుంచి జూన్ 5 వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ క్రీడాఅంశాల్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించాల్సి ఉంది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమం ఉంటుందా, లేదా అనేది కూడా అధికారులకు ఇప్పటికీ స్పష్టత లేదు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

వల్లూరు, ఏప్రిల్ 28: కడప - తాడిపత్రి హైవే వల్లూరు మండల పరిధిలోని తోళ్లగంగనపల్లె వద్ద రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందాడు. ప్రొద్దుటూరు ఈశ్వర్‌రెడ్డినగర్‌కు చెందిన అరుణ్‌కుమార్ తన ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. పోలీసులు ప్రమాద స్థలాన్ని సందర్శించారు. ప్రమాదం ఎలా జరిగిందన్న విషయంపై దర్యాప్తు చేస్తున్నామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడపకు తరలించామని పోలీసులు తెలిపారు.

కానిస్టేబుల్ సునీల్‌కుమార్ సస్పెన్షన్

కడప(క్రైం), ఏప్రిల్ 28: రిమ్స్ పోలీసుస్టేషన్‌లో డిస్ట్రిక్ట్ ఫ్లయింగ్ స్క్వాడ్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కె.సునీల్‌కుమార్ (పీసీ 3347)ను సస్పెండ్ చేస్తూ ఎస్పీ సిద్దార్థకౌశల్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. కానిస్టేబుల్ విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడి కావడంతో ఎస్పీ సస్పెన్షన్ వేటు వేశారు. ఇదే రీతిలో శనివారం సింహాద్రిపురం కానిస్టేబుల్‌ను కూడా సస్పెన్షన్ చేశారు.

పలువురికి తీవ్రగాయాలు

నిమ్మనపల్లి, ఏప్రిల్ 28: పిచ్చికుక్క వీరంగం సృష్టించి మనుషులతో పాటు పాడి ఆవులపై కూడా దాడి చేయడంతో అనేక మంది ఆసుపత్రి పాలైన సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకొంది. గ్రామస్థుల కథనం మేరకు గుడ్రెడ్డిగారిపల్లి, యర్రప్పగారిపల్లి, కొండయ్యగారిపల్లిలో ఓ పిచ్చికుక్క విచక్షణా రహితంగా కనిపించిన వారందని కరవడంతో గ్రామస్థులు భయాందోలకు గురయ్యారు. అంతేకాకుండా పాడిఆవులను సైతం కరవడంతో రైతులు పరుగు తీశారు. అనంతరం గాయపడి వారిని ఆసుప్రతి తరలించగా ఎక్కువగా గాయపడిన వారి తిరుపతి రుయాకు తరటించినట్లు తెలిపారు. గాయపడి వారిలో శంకర, వెంకటరమణరెడ్డి, రాధాకృష్ణ, అంజలితో పాటు పలువురు వున్నారు.

సంఘ సంస్కరణ దిశగా తాళ్లపూరివారి నాటకాలు

- ప్రొఫెసరు మూలమల్లిఖార్జునరెడ్డి

కడప(ఎడ్యుకేషన్), ఏప్రిల్ 28: వందసంవత్సరాల క్రితమే నాటి సమాజాన్ని సంస్కరించే సాంఘిక నాటకాలు రాసి తాళ్లపూరి నారాయణరావు సంఘ సంస్కర్తగా కీర్తింపబడ్డాడని జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ప్రొఫెసరు మూలమల్లిఖార్జునరెడ్డి తెలిపారు. ఆదివారం కడప నగరం రాజీవ్ కల్చరల్ క్లబ్‌లో జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో తాళ్లకూరి వారి 154వ జయంతి నిర్వహించారు. ముందుగా నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేశ్య వృత్తిని నిరసిస్తూ ఆయన రాసిన చింతామణి నాటకం కొన్ని వేల సార్లు ప్రదర్శించబడి ప్రేక్షకాదరణ పొందిందన్నారు. డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరచారి, దేవకళ సత్యనారాయణ మాట్లాడుతూ కలుకూరి వారు మద్యపానం వల్ల జరిగే అనర్థాలను మధుసేవ నాటకం ద్వారా వరకట్నం వల్ల ఎదుర్కొనే ఇబ్బందులను వరవిక్రయం నాటకం ద్వారా తెలియజేశారన్నారు. కార్యక్రమంలో లింగయ్య, శ్రీనివాసరాజు, ఓబులేసు, బాల ఓబయ్యను సత్కరించారు.



నారాయణరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా రచయితల సంఘం ప్రతినిధులు

నిరుపయోగంగా సంపద సృష్టి కేంద్రాలు



చాపాడులో పనిచేయని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం

- నిధులు విడుదల చేయని ప్రభుత్వం
- వానపాములు కొనలేక.. సేంద్రియ ఎరువులు తయారు కాని వైనం
- జీతాల్లేక చెత్తను తరలించని క్లాప్ మిత్రలు

చాపాడు, ఏప్రిల్ 28: చాపాడు మండలంలో పలు గ్రామాల వద్ద నిర్మించిన చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాలు నిరుపయోగంగా పడిఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీల ఆదాయం పెంచేందుకు ఈ కేంద్రాలను నిర్మించాయి. చాపాడు, లక్ష్మీపేట, వెదురూరు, సోమాపురం, పల్లవోలు, ఖాదర్‌పల్లె, అన్నవరం, మరో 15 గ్రామ పంచాయతీల్లో కేంద్రాలను నిర్మించారు. ఈ కేంద్రాల వద్ద కసువు వేసుకునేందుకు సిమెంటు తొట్లు కూడా నిర్మించారు. గ్రామాల్లో లభించే వ్యర్థపదార్థాలు అయిన కసువు, కాగితాలు, వరిగడ్డి వంటివాటితో సేంద్రియ ఎరువులు తయారు చేయాలనే లక్ష్యంతో ఈ కేంద్రాలను నెలకొల్పారు. ఈ సిమెంటు తొట్లలో వానపాములను వదిలి ఈ వ్యర్థాలతో సేంద్రియ ఎరువులను తయారు చేసి రైతులకు విక్రయించాల్సి ఉంది. ఈ సేంద్రియ ఎరువులు రైతులు పసుపు, పూలతోటలు, వేరుశనగ, పండ్ల తోటలకు వినియోగిస్తే పంట దిగుబడి ఎక్కువగా వస్తుంది. ఇలాంటి మంచి ఉద్దేశ్యంతో ఈ కేంద్రాలను నిర్మించారు.

ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో అధికారులు వానపాములను కొనుగోలు చేయలేకపోతున్నారు. లక్ష్మీపేట, పల్లవోలు గ్రామాల్లోని కేంద్రాల్లో మాత్రమే వర్మీకంపోస్టు తయారు చేస్తున్నారు. ఈ కేంద్రాలు కూడా నాలుగు నెలల నుంచి మూతపడ్డాయి. క్లాప్ మిత్రలకు జీతాలు సక్రమంగా ఇవ్వడంలేదు. సుమారు రెండేళ్లపాటు జీతాలు ఇవ్వకపోడంతో క్లాప్‌మిత్రలు పనిచేసేందుకు ఆసక్తి చూపడంలేదు. దీంతో ఈ పథకం లక్ష్యం నెరవేరలేదు. ఒక్కొక్క కేంద్రాన్ని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షలతో నిర్మించారు. ప్రతి గ్రామంలో సిమెంటు తొట్లు కూడా ఏర్పాటు చేశారు. ఇళ్లల్లోని కసువు ఈ తొట్లలో నింపుతున్నారు. ఈ కసువును క్లాప్ మిత్రలు కేంద్రాలకు చేర్చడం లేదు. జీతాలు సక్రమంగా రానందున వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రతి ఇంటికి కసువు వేసుకునేందుకు డస్ట్‌బిన్‌లు సరఫరా చేసింది. కానీ అధికారులు ఈ డస్ట్‌బిన్‌లను ఇంకా కొన్ని గ్రామాలకు పంపిణీ చేయలేదు. నాలుగేళ్లుగా ఈ కేంద్రాలను జిల్లా అధికారులు పట్టించుకోలేదు. దీంతో ఇవి నామమాత్రంగా పడి ఉన్నాయి. గ్రామాలు పరిశుభ్రంగా కూడా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ కేంద్రాలు పనిచేయకపోవడంతో గ్రామాలు అపరిశుభ్రంగా మారాయి.. ఇప్పటికైనా జిల్లా అధికారులు నిధులు విడుదల చేసి కేంద్రాలు పనిచేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ఖాళీగా ఉన్న సిమెంటు తొట్లు

1962 నుంచీ రైల్వేకోడూరు ఎస్సీ నియోజకవర్గం అయినా...


అగ్రవర్ణాలదే రాజ్యం

మొదటి ఎమ్మెల్యే పంజం నరసింహారెడ్డి ● కీలుబొమ్మల్లా దళిత ఎమ్మెల్యేలు ● ఇదీ నియోజకవర్గం తీరు



అప్పటి అసెంబ్లీ ఆవరణలో తోటి ఎమ్మెల్యేలతో పంజం నరసింహారెడ్డి

రైల్వేకోడూరు, ఏప్రిల్ 28: ఆది నుంచి రైల్వేకోడూరు ఎస్సీ నియోజకవర్గంగా ఉంది. పేరుకే ఎస్సీ నియోజకవర్గం. మొత్తం పెత్తనమంతా అగ్రవర్ణాల చేతిలో ఉంటోంది. దళిత ఎమ్మెల్యేలు కీలు బొమ్మలుగా ఉంటున్నారు. రాజంపేట-రైల్వేకోడూరు సంయుక్తంగా ఓసీ నియోజకవర్గంగా ఉండేది. నాడు అనంతరాజుపేట పంచాయితీ వాసి పంజం నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆయన నిస్వార్ధ రాజకీయాలు చేశారని సీనియర్ సిటిజన్లు వివరిస్తుంటారు. వీరి కుటుంబం పేదలకు భూదానం చేశారు. పంజం కుంటుంబీకులు కొన్ని వందల ఎకరాలను ఉద్యాన పరిశోధన స్థానం కోసం భూములు ఇచ్చారు. ప్రస్తుతం అనంతరాజుపేటలో ఉద్యాన పరిశోధనాస్థానం, ఉద్యాన యూనివర్సిటీ ఉంది. రైతులకు ఎంతో ఉపయుక్తంగా మారింది. పంజం నరసింహారెడ్డి వాడిన కుర్చీ, ల్యాంపు, గడియారం తదితరాలను నేటికీ వారి కుటుంబ సభ్యులు భద్రపరిచి ఉన్నారు. తర్వాత రాను, రాను దళితులు, గిరిజనుల ఓటు శాతం పెరగడంతో 1962 నుంచి రైల్వేకోడూరు ఎస్సీ నియోజకవర్గంగా ఏర్పడింది. 1962 నుంచి 1967 వరకు నిడిగంటి పెంచలయ్య, 1972లో గుంటి శ్రీరాములు, 1978లో నిడిగంటి వెంకటసుబ్బయ్య ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1983 నుంచి 1999 వరకు టీడీపీ విజయ పథంలో నడిచింది. 1983లో శెట్టిపల్లె శ్రీనివాసులు, 1985 నుంచి 1989 వరకు తూమాటి పెంచలయ్య, 1994లో వడ్డి చెన్నయ్య, 1999లో సోమినేని సరస్వతి విజయం సాధించారు. మహిళల కోటాలో చంద్రబాబు నాయుడు ఆమెకు రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి పదవి ఇచ్చారు. 2004లో గుంటి వెంకటేశ్వరప్రసాద్, 2009లో కొరముట్ల శ్రీనివాసులు గెలుపొందారు. తర్వాత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మృతి చెందడంతో వైఎస్ జగన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన వైసీపీలోకి కొరముట్ల శ్రీనివాసులు మారారు. తర్వాత జరిగిన ఎన్నికల్లో 2012, 2014, 2019లో ఆయనే వరుసగా గెలుపొందారు. ప్రస్తుతం ఐదో పర్యాయం పోటీ చేస్తున్నారు. పేరుకే దళిత ఎమ్మెల్యేలు ఎన్నికలకు పెట్టుబడి పెడుతున్నారు కాబట్టి పెత్తనం మొత్తం అగ్రవర్ణాల చేతిలోనే ఉండిపోయింది. ఫలితంగా దళిత ఎమ్మెల్యేలు అగ్రవర్ణాల చేతుల్లో పావులవుతున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపిక మొదలు డబ్బు పెట్టుబడి వరకు అగ్రవర్ణాల నేతలే చూసుకుంటున్నారు. దళిత ఎమ్మెల్యేలు ప్రచారానికి మాత్రమే వెళ్లాల్సి ఉంటుంది. రైల్వేకోడూరు ఎస్సీ నియోజకవర్గం అయినా జిల్లాలో ప్రధాన భూమికగా ఉంటోంది. గతంలో నేతలు నిస్వార్థంగా పని చేసినా ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. గతంలో ఎన్నికలు చాలా సులభంగా, సాఫీగా, డబ్బుతో ముడిపడకుండా రాజకీయాలు చేసే వారు. ప్రస్తుతం అటువంటి పరిస్థితులు కనిపించడం లేదు. కేవలం డబ్బుతోనే రాజకీయాలు నడుస్తున్నాయి. గత రోజుల్లో ప్రచారానికి వెళితే ప్రజలు బ్రహ్మారథం పట్టేవారు. ప్రస్తుత రోజుల్లో డబ్బు పెట్టి ప్రచారాలు చేయించుకునే పరిస్థితి ఏర్పడిందని రాజకీయ వేధావులు చెబుతున్నారు. నాడు ఎన్నికల్లో అభ్యర్థి, పలువురు నేతలు ప్రచారాలు చేసే వారు. ప్రస్తుతం హంగు ఆర్భాటాలతో కుటుంబంలో ఎంత మంది ఉంటే అందరూ ప్రచారాలు సాగిస్తున్నారు. నాడు ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి నాయకులు వచ్చే వారని మేధావులు అంటున్నారు.







అప్పటి ఎమ్మెల్యే పంజం నరసింహారెడ్డి వినియోగించిన ల్యాంప్, గోడగడియారం



పంజం నరసింహారెడ్డి



గుంటి శ్రీరాములు



నిడిగంటి వెంకటసుబ్బయ్య



శెట్టిపల్లి శ్రీనివాసులు



తూమాటి పెంచలయ్య



వడ్డి చెన్నయ్య



సోమినేని సరస్వతి



గుంటి వెంకటేశ్వర ప్రసాద్

రాజంపేట-రైల్వేకోడూరు సంయుక్త నియోజకవర్గం ఎమ్మెల్యేగా పంజం నరసింహారెడ్డి స్వతంత్ర

1962	నిడిగంటి పెంచలయ్య	స్వతంత్ర
1967	నిడిగంటి పెంచలయ్య	స్వతంత్ర
1972	గుంటి శ్రీరాములు	కాంగ్రెస్
1978	నిడిగంటి వెంకటసుబ్బయ్య	జనత
1983	శెట్టిపల్లె శ్రీనివాసులు	టీడీపీ
1985	తూమాటి పెంచలయ్య	టీడీపీ
1989	తూమాటి పెంచలయ్య	టీడీపీ
1994	వడ్డి చెన్నయ్య	టీడీపీ
1999	సోమినేని సరస్వతి	టీడీపీ
2004	గుంటి వెంకటేశ్వరప్రసాద్	కాంగ్రెస్
2009	కొరముట్ల శ్రీనివాసులు	కాంగ్రెస్
2012	కొరముట్ల శ్రీనివాసులు	కాంగ్రెస్
2014	కొరముట్ల శ్రీనివాసులు	వైసీపీ
2019	కొరముట్ల శ్రీనివాసులు	వైసీపీ

రెండుగంటల ప్రచారానికి రూ.200

పనుల్లేని కాలంలో ఊరట



చెన్నూరు, ఏప్రిల్ 28: ఎన్నికల ప్రచారాల కాలం కొందరికి చిన్నపాటి ఉపాధినిస్తోంది. 2గంటలు ప్రచారానికి వస్తే రూ.200 ఇస్తామంటూ ప్రధాన పార్టీలన్నీ వారి వారి అనుచరులకు పురమాయించి ఖాళీగా ఉన్న జనాలను రప్పించుకుంటున్నారు. ప్రచారానికి వస్తే వేసవి కాలం కాబట్టి సాయంత్రం 2గంటలు వచ్చి మాతో తిరగండి, మీరు చేయాల్సిందేమీ లేదు. మావద్దఉంది అర్థబలం మా వెనుక అంగబలం ఉన్నట్లు చూపించుకునేందుకే. మా అనుచరులు తీసుకువస్తారు, ఏదో ఈ రెండుగంటలు అలా గడిచిపోతుంది. మా వెనుక ఇంత మంది ఉన్నారని చెప్పుకునే విధంగా చెన్నూరులో ప్రచారం సాగుతోంది. ఏదైతేనేం అలా రెండుగంటలు వెళితే రూ. 200 వస్తాయి కదా అని ఇంట్లో భార్య, భర్త, పిల్లలు సైతం ప్రచారానికి వెళ్లడం, ఆ పూటకు నేతలకు జై కొట్టడం, రూ.200 తెచ్చుకోవడం. ఇదీ కొద్దిరోజులుగా జరుగుతున్న తంతు. ఈవేసవిలో రబీ సీజను కూడా పూర్తికావడం, వ్యవసాయ పనులు లేక ఎండలకు ఉపాధి పనులకు వెళ్లలేక ఇబ్బంది పడుతున్న వారికి ఇదొక అవకాశం. దీంతో రోజూ ఎవరు పిలుస్తారా అని ఎదురు చూడడం జరుగుతోంది. పైగా పార్టీలకు జనాలను సమీకరించుకునేందుకు మండలంలో ప్రతి ప్రాంతంలో కొందరు నేతల అనుచర గణం ఉంటున్నారు. వారికి పురమాయిస్తే వారికి కూడా అంతో ఇంతో ఖర్చులకు డబ్బు ఇస్తే ఖాళీగా ఉన్న వారిని ప్రచారానికి తీసుకువస్తున్నారు. దీంతో ఒక రోజుకు ప్రచారం వస్తే ఆ పూట ఆనందంగా గడిచే పరిస్థితి ప్రస్తుతం ఉంది. దీంతో ప్రచారాలకు వచ్చేవారంతా ఎన్నికల అధికారలకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఎందుకంటే గతంలో తక్కువ రోజులే ప్రచారాలకు గడువు ఉండేది. ఈ మారు ఎక్కువ రోజులు ఉండడం, మండుటెండలు పెరగడంతో ఈ ప్రచారం కడుపు నింపడానికి అవకాశంగా ఉండడంతో పేదలు సంతోషపడుతూ సాయంత్రం వేళ ప్రచార నేతలకు జై కొడుతూ తిరుగుతున్నారు.

వీరశివారెడ్డి రూటే వేరబ్బ...

మూడు నెలల్లో రెండు పార్టీల్లోకి చేరిక



(కడప - ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి రూటే వేరబ్బ అంటూ పొలిటికల్ హీట్‌లో చర్చ నడుస్తోంది. మూడునెలల్లోనే వీరశివారెడ్డి రెండు పార్టీల అధినేతల సమక్షంలోనే కండువా కప్పుకోవడం చర్చనీయాంశమైంది. వీరశివారెడ్డి కమలాపురం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019ఎన్నిక ల్లో టీడీపీలోకి వచ్చిన ఆయన కమలాపురం టికెట్ ఆశించారు. అయితే చివరి నిమిషం లో వైసీపీలోకి జంప్ అయిపోయారు. మళ్లీ ఐదేళ్ల తరువాత జనవరి చివరి వారంలో టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. కమలాపురం టికెట్ కోసం ఆశించి భంగపడ్డారు. ఇటీవలే ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, టీడీపీ నేత బీద రవిచంద్ర వీరశివారెడ్డితో ప్రొద్దుటూరులో మంతనాలు జరిపారు. ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి సముచిత స్థానం కల్పిస్తే టీడీపీలో కొనసగుతామని హామీ ఇచ్చారు. అయితే 25న పులివెందుల లో సీఎం జగన్ సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. సరిగ్గా 2019లో ఇలాగే టీడీపీ నుంచి వైసీపీలోకి జంప్ అయ్యారు. ఈ సారి కూడా సేమ్‌సీన్ రిపీట్ కావడంతో ఎంతైనా వీరశివారెడ్డి రూటే వేరబ్బా అంటున్నారు.

మద్దతు మీకే.. మాకేం ఇస్తారూ... ?

● సామాజిక వర్గం నేతల డిమాండ్లు

మైదుకూరు, ఏప్రిల్ 28: సామాజిక వర్గం నేతల డిమాండ్లతో అభ్యర్థులు బేజారెత్తిపోతున్నారు. తమ వర్గం ఓట్లు వేయించాలంటే ఎంత ఇస్తారంటూ ప్రత్యర్థులు ఇరువురితోనూ బేరసారాలకు దిగుతున్నారు. అభ్యర్థుల ఆర్థిక పరిస్థితిని బట్టి 5 నుంచి రూ. 10లక్షలు, అన్ని ఖర్చులు పెట్టుకోవాలంటూ అల్టిమేటం జారీ చేస్తున్నారు. వార్డుల వారీ చేరికల పేరుతో అభ్యర్థుల నుంచి నగదు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే తమకు గౌరవం ఇవ్వడం లేదని బురద చల్లటం అనవాయితీ. వీరికి డబ్బు ఇస్తే ఓట్లు వేయించగలరా లేదా అని అభ్యర్థులు కూడా ఆరా తీస్తున్నారు. ఓట్లు రాలతాయి అనుకుంటే కొంత మొత్తం ఇచ్చేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులు సిద్దమవక తప్పడం లేదు.

గల్ఫ్ ఓట్లు గట్టెక్కించేనా ?

ఉమ్మడి జిల్లాల్లో సుమారు లక్ష మంది ప్రవాసీలు ● వలస ఓట్లపై వేట
● గల్ఫ్, బెంగళూరు, హైదరాబాద్, ఇతర ప్రాంతాలపై గురి
● వలసవాసులతో నేతల సమావేశాలు

బద్వేలుటౌన్, ఏప్రిల్ 28: సార్వత్రిక ఎన్నికలను ప్రవాస భారతీయుల ఓట్లు గట్టెక్కిస్తాయని అంచనాలో నేతలున్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు లక్షకు పైచిలుకు ప్రవాస భారతీయులు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో వలస ఓటర్లపై అధినేతలు దృష్టిసారించారు. ఎన్నికల గడువు దగ్గర పడుతుం డడంతో అభ్యర్థులు ఒక్కోవర్గం ఓట్లను రాబట్టుకు నే పనిలో పడ్డారు. వైసీపీ ప్రజావ్యతిరేకతే టీడీపీ, బీజేపీ, జనసేనలకు కలసి వస్తుందని ఆశిస్తున్నారు. ఇప్పటికే పలువురు ప్రథమ, ద్వితీయ శ్రేణి నేతలు ప్రవాస భారతీయులతో సమావేశాలు ఏర్పాటు చేయడం, వారిని భారత్‌కు రప్పించే పనిలో పడ్డారు. అయితే పనులు వదులుకుని వారు ఇక్కడికి వచ్చేందుకు సమ్మతిస్తారో లేదో వేచిచూడాలి మరి....

సార్వత్రిక ఎన్నికలు టీడీపీ, వైసీపీకి నువ్వానేనా అనే విధంగా మారాయి. ముఖ్యంగా బద్వేలులో టీడీపీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, వైసీపీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, వైసీపీ ఎమ్మెల్యే డాక్టర్ సుధకు కీలకంగా మారాయి. కూటమిలో భాగంగా పొత్తు ధర్మంలో బద్వేలు ఎమ్మెల్యే టికెట్‌ను బీజేపీ అభ్యర్థి బొజ్జా రోశన్నకు కేటాయించారు. అయితే కూటమి అభ్యర్థి బొజ్జా రోశన్న గెలుపు భారాన్ని భుజాన వేసుకున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితేష్ కుమార్‌రెడ్డి నియోజకవర్గంలో పల్లెపల్లెకూ పాద యాత్ర చేసి ప్రజలు, నేతల్లో నయాజోష్ తెప్పించారు. బద్వేలు నియోజకవర్గ ప్రాంతంలో వర్షాలు లేనికారణంగా వ్యవసాయం దెబ్బతిని పెట్టుబడులు చేతికి అందక, పరిశ్రమలు లేక నియోజకవర్గ ప్రజలు కువైట్, సౌదీ అరేబియా, మస్కట్, దుబాయ్, హైదరాబాదు, బెంగుళూరు, చెన్నై ఇతర ప్రాంతాలకు వలసలబాట పట్టారు. దీంతో ప్రవాసీయులను నేతలు కలుసుకుని బొజ్జా రోశన్న గెలుపు కోసం సహకరించాలని కోరారు. గల్ఫ్ దేశాల్లో ప్ర మాదవశాత్తు మరణించిన ప్రవాసీయుల మృతదేహాలను స్వగ్రామాలకు చేర్చేందుకు టీడీపీ ప్రభుత్వం చేసిన కృషితో ప్రజలకు టీడీపీ దగ్గరైంది. సార్వత్రిక ఎన్నికల సమయానికి నియోజకవర్గం నుంచి సుమారు 10వేల మంది పైనే ఓటర్లు గల్ఫ్ లోనే ఉన్నారు. వారిపై ఆధారపడిన కుటుంబా ల సంఖ్య ఎక్కువే. అందువలన వారిని, వారి కుటుంబ సభ్యుల ను బొజ్జ రోశన్న గెలుపు కోసం కృషిచేయాలని ప్రవాసీయుల ను కోరే అవకాశం ఉంది.



కలసపాడు, కాశినాయన, బద్వేలు, పోరుమామిళ్ల, బి.కోడూరు, అట్లూరు, గోపవరం మండలాలకు చెందిన పలువురు బెంగుళూరుకు వలస వెళ్లారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలే కాకుండా హోటల్ మేనేజ్‌మెంట్, కాంట్రాక్ట్, పీజీలు, కూలి పనులు చేసుకుం టూ నియోజకవర్గ వాసులు ఎక్కువ మంది అక్కడే నివశిస్తున్నారు. వారిని కలిసి బొజ్జ రోశన్న గెలుపు కోసం కృషిచేయాలని కోరుతున్నారు. ప్రధా ని నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు కూడా కలిసి వస్తాయని కూటమి ఆలోచిస్తోంది. అన్ని ప్రధాన పార్టీలకు ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారగా, ప్రధాన పార్టీల అభ్యర్థులు జిల్లాలో ప్రవాసీల ఓట్లపైనే ఆశలు పెంచుకుంటున్నారు.



గల్ఫ్‌లో భారీగా...

ఉమ్మడి జిల్లా నుంచి గల్ఫ్‌కు వెళ్లిన వారి సంఖ్య లక్షమందికి పైగానే ఉంటుంది. రాష్ట్రంలో, ఉమ్మడి జిల్లా నుంచి ఉపాధి నిమిత్తం భారీగా దాదాపు మూడు దశాబ్దాలకు ముందే ఈ ప్రాంతీయులు గల్ఫ్‌కు వెళ్లారు. ప్రధానంగా కడప, బద్వేలు, రాజంపేట, రైల్వేకోడూరు, ఒంటిమిట్ట, భాకరాపేట, ప్రొద్దుటూరు, మైదుకూరు, పోరుమామిళ్ల, కమలా పురం తదిదర నియోజకవర్గాల నుంచి ఎక్కువగా గల్ఫ్ దేశాలైన మస్కట్, దుబాయ్, కువైట్, సౌదీ అరేబియా, కత్తర్ దేశాలకు వలసవెళ్లారు. ఒక్కో నియోజకవర్గం నుంచి సుమారు 10వేల మం ది ఓటర్లు గల్ఫ్‌లోనే ఉన్నారు. అనేక ఏళ్లగా అక్కడ ఉన్నప్పటికీ సార్వత్రిక ఎన్నికల సమయానికి అక్కడ ఉన్న ప్రవాసీయులు ఇక్కడికి వచ్చి ఓటు వేస్తుంటారు.

మొగ్గు ఎవరివైపో

ఉమ్మడి జిల్లాలో గల్ఫ్ కుటుంబాల సభ్యులు అభ్యర్థుల గెలుపోటములను శాసించే అవకాశం ఉంది. దీంతో అన్ని ప్రధాన రాజకీయపార్టీలు గల్ఫ్ జపం చేస్తున్నాయి. గల్ఫ్ బాధితులను ఆదుకుంటామని హామీలను ఇస్తున్నాయి. అయితే గల్ఫ్ ఓటర్లలో మొగ్గు ఎవరికి ఉంటుందనేది అన్ని నియోజక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గల్ఫ్‌లో ఉన్న వారిని కలసుకుని వారి ఓట్లను అభ్యర్థించడంతో వారి కుటుంబసభ్యుల ద్వారా తమకే ఓట్లు వేయా లని నేతలు కోరారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ప్రవాసీయుల ఓట్లు కీలకంగా మారనున్నాయి.

ఎంసీసీ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయండి

జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు బానుదాస్ పాలవె

కడప(కలెక్టరేట్) ఏప్రిల్ 28: సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటర్లను మభ్యపెట్టే చర్యలు, ఎంసీసీ ఎన్నికల కోడ్ ఉల్లంఘన అంశాలపై వెంటనే ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు బానుదాస్ పాలవె తెలిపారు. బద్వేలు, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు నియోజకవర్గాల్లో పర్యవేక్షణ నిమిత్తం జిల్లాకు చేరుకున్న ఆయన ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలోని ఎఫ్-3లో రోజూ ఉదయం 8-30 గంటల నుంచి 10-30 గంటల వరకు అందుబాటులో ఉంటారని, నేరుగా కానీ,సెల్ ద్వారా 8712644924కు ఫిర్యాదు చేయాలన్నారు.

అక్కడా వారే... ఇక్కడా వారే



కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 28: ఎన్నికలు వచ్చాయంటే కొందరికి పండుగే. ఎన్నికలప్పుడు వీరు చేసే హడావుడి అంతా ఇంతా కాదు. ఆ పార్టీ, ఈ పార్టీ అనే తేడా లేకుండా అన్ని చోట్ల వీరే కనిపిస్తుంటారు. ఎక్కడికి వెళ్లినా పాదరసంలా వారితో అంటుకుపోతారు. అభ్యర్థి విజయం కోసం పనిచేస్తున్నట్లు బిల్డప్ ఇస్తుంటారు. ఉదయం ఓ పార్టీ అభ్యర్థి వద్ద హడావుడి చేసి సాయంత్రానికి మరో పార్టీ వద్ద అదే హడావుడి చేస్తారు. ఇలాంటివి రాజకీయాల్లో సహజమే. కానీ గతంలో అలాంటి వారిని ఇట్టే కనిపెట్టేసేవారు. ఎందుకంటే వారి సంఖ్య చాలా పరిమితంగా ఉండేది. ఈ సారి కడప నియోజకవర్గంలో వీరి సందడి ఎక్కువగా కనిపిస్తోంది. టీడీపీ అభ్యర్థి మాధవీరెడ్డి, వైసీపీ అభ్యర్థి అంజద్‌బాషా ఇద్దరూ ప్రచారాల్లో ఇటువంటి వారు తరచూ కనిపిస్తున్నారు. దీంతో వీరి ఆటలు సాగుతున్నాయి.

జాతీయ పార్టీలకే ఈవీఎంలో తొలి ప్రాధాన్యత



కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 28: ఈవీఎంలో తొలుత గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర పార్టీల అభ్యర్థులకు ప్రాధాన్యతనిస్తారు. నామినేషన్ పత్రాల్లో తమ పేరు, ఇంటి పేరు నమోదు చేయడంలో ఒక్కొక్కరు ఒక్కో పద్ధతి అవలంభిస్తారు. అందుకే నామినేషన్లు ఈవీఎంలలో అభ్యర్థి పేరు ఎలా ఉండాలని కోరుకుంటారో ప్రత్యేకంగా రాసి ఇవ్వాలని అధికారులు సూచిస్తారు. దాని ఆధారంగా ఈవీఎంలో సదరు అభ్యర్థికి చోటు కేటాయింపునకు చర్యలు తీసుకుం టారు. అభ్యర్థుల ప్రాధాన్యతక్రమాన్ని నిర్ధారించేందుకు అధికారులకు ఇదే ఆధారం. ప్రాధాన్యతక్రమాన్ని నిర్ధారించేందుకు మొదట జాతీయ పార్టీల అభ్యర్థుల పేర్లను పరిశీలిస్తారు. వారు ఇచ్చిన పేర్లలో మొదటి అక్షరాలను పరిశీలించి తెలుగు వర్ణ మాలలోని అక్షరాలు, గుణింతాలు ఆధారంగా వరుస క్రమాన్ని నిర్ధారిస్తారు. జతీయ పార్టీల అభ్యర్థులను గుర్తించి వారికి వరుస నెంబరు కేటాయించిన తరువాత గుర్తింపు పొందిన రాష్ట్రపార్టీ అభ్యర్థులను నమోదు చేస్తారు. ఒకటి కన్నా ఎక్కువ రాష్ట్ర పార్టీ అభ్యర్థులుంటే వారు ఇచ్చిన పేరు వివరాల ఆధారంగా తెలుగు వర్ణమాలను అనుసరించి వరుసలో కేటాయిస్తారు.

పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు గడువు పొడిగింపు

పులివెందుల టౌన్, ఏప్రిల్ 28:సార్వత్రిక ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించిందని ఎన్నికల డీటీ జగదీష్ పేర్కొన్నారు. ఈనెల 26వరకు పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేది. అయితే వివిధ కారణాలు, కొంత గందరగోళం నెలకొన్న నేపథ్యంలో చాలా మంది పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోలేకపోయారు. దీంతో దరఖాస్తు గడువును మే 1 వరకు పొడిగించినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో పనిచేసే ఉద్యోగులు, ఉపాధ్యాయులకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందని, ఇతర జిల్లాల్లో పనిచేసే వారికి ఉండదని డీటీ పేర్కొన్నారు. జిల్లాలో కాని, నియోజకవర్గాల్లో అయిన ఎవరైనా పోస్టల్ బ్యాలెట్‌కు ఫారం-12 దరఖాస్తు చేసుకోని వారు పనిచేసే నియోజకవర్గాల ఆర్వోలకు దరఖాస్తు అందజేయాలని ఆయన తెలిపారు.

ప్రచారం కొత్త పుంతలు



కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 28: ఒకప్పుడు ఎన్నికలు వస్తే ఒకటే హవా ఉండేది. ప్రచార పద్ధతులు కూడా విలక్షణంగా ఉండేది. గోడల మీద పెద్దపెద్ద అక్షరాలతో అభ్యర్థి పేరు, పార్టీ గుర్తు రాయించే వారు. వీధివీధినా పార్టీ కార్యాలయాలు వెలిసేవి. జెండాలతో ఊరూ వాడా నిండిపోయేది. రిక్షాల్లో ప్రచార హోరు అబ్బో. మామూలుగా ఉండేది కాదు. ఇప్పుడు అవన్నీ కనుమరుగయ్యాయి. ఎన్నికల సంస్కరణలు, సోషల్ మీడియా విస్తృతంగా విస్త రించిన నేటి కాలంలో ఎన్నికల ప్రచారంతో నయా ట్రెండ్ నడుస్తోంది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు వచ్చాయంటే చాలు పల్లెలు, పట్టణాల్లో రాజకీయ పార్టీల జెండాలు, గోడ మీద రాతలు, బ్యానర్లు అబ్బో- ఒకటే సందడి. పార్టీ కార్యాలయాల వద్ద ఎంతో హడావుడి కనిపించేది. పెయింటర్లు జెండాలు తయారు చేసేవారికి చేతి నిండా పని. జేబునిండా డబ్బు వచ్చేది. జేబులకు పెట్టుకునే కాగితంతో తయారు చేసిన ప్రధాన పార్టీల గుర్తులు ముద్రించి బ్యాడ్జిలను కార్యకర్తలకు పంపిణీ చేసేవారు. రెండు మూడు ఎన్నికల నుంచి పాత కాలం నాటి జెండాలు, బ్యానర్లు గోడలపై పార్టీల అభ్యర్థుల పేర్లు ఎక్కువగా కనిపించడంలేదు. మారిన కాలానికి ఎన్నికల సంస్కరణలు తోడవడంతో బహిరంగ ప్రచారంపై కొద్దిపాటి నిషేధం నెలకొంది. అయితే ఇప్పుడు అంతా హైటెక్ ప్రచారం. సోషల్ మీడియా యుగం కావడంతో అభ్యర్థులు ఎక్కువగా ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ ప్రతి ఒక్కరి చేతిలో మొబైల్ ఫోను ఉండడంతో వాయిస్ మెజేస్‌ల ట్రెండ్ వచ్చింది. వాట్సాప్ ఛానెల్, ఇప్పుడు ఫోన్ కాల్స్ చేసి ఫోన్సు చేసి మరీ ఓట్లు అడుగుతున్నారు. అభ్యర్థుల వీడియోలు మెసేజ్‌లతో ఫోన్ కాల్స్ నిండిపోతున్నా యి. దీంతో ఓటర్లు ఎవరూ ఫోను కాల్స్ రిసీవ్ చేయాలో తెలియని పరిస్థితుల్లో ఉంటున్నారు.

ఇక్కడ వెలవెల.. అక్కడ కళకళ

ఏపీ, కర్ణాటక సరిహద్దుల్లో పెట్రోల్ బంకుల పరిస్థితిదీ


వి.కోటలో మూతపడిన హెచ్‌పీ పెట్రోల్ బంకు


దాసార్లపల్లె వద్ద వాహనాలు రాక..

ఈ రేట్లు చూస్తే చాలు పెట్రోల్, డీజిల్‌పై మన రాష్ట్రంలో జగనన్న వ్యాట్ బాదుడు ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవడానికి. దీని ప్రభావం ఏపీ, కర్ణాటక సరిహద్దుల్లోని పెట్రోల్ బంకులపై పడింది. మిగతా చోట్ల ఎంత ధరయినా వాహనదారులు పెట్రోల్, డీజిల్‌ను వాడుకోక తప్పదు. కానీ.. వి.కోటలో మాత్రం పరిస్థితి భిన్నం. వి.కోటకు కూతవేటు దూరంలో కర్ణాటక సరిహద్దు.. దాని వెంబడే పెట్రోల్ బంకులు ఉన్నాయి. దీంతో వాహనదారులు కిలోమీటరు దూరమైనా సరే అక్కడకు వెళ్లి ట్యాంకులు ఫుల్ చేసుకుని వస్తున్నారు. మరోవైపు కర్ణాటక- మన జిల్లా మధ్య రాకపోకలు సాగించే వాహనదారులూ ఆ రాష్ట్ర సరిహద్దులోనే ట్యాంకులు ఫుల్ చేయించేస్తున్నారు. దీంతో కర్ణాటక సరిహద్దులోని పెట్రోల్ బంకుల్లో ట్యాంకులు ఖాళీ అయిపోతుంటే.. మన దగ్గర వారాలైనా ట్యాంకర్ ఖాళీ కావడంలేదు. ఐదేళ్లుగా ఇదే పరిస్థితి. ఇక, రెండేళ్ల కిందట కుప్పం రోడ్డులోని హెచ్‌పీ పెట్రోల్ బంకుకు నిర్వహణ వ్యయం కూడా రావడంలేదని మూసేశారు. మిగిలి మూడు బంకుల్లో నామమాత్రంగా వ్యాపారం జరుగుతోంది. అదే సరిహద్దుకు ఆనుకుని.. కర్ణాటకలో ఐదేళ్ల కిందట ఒకే పెట్రోల్ బంకు ఉండేది. అక్కడ దేశంలోనే అత్యధిక లీటర్ల అమ్మకం జరుగుతోందని రివార్డులు పొందారు. గత రెండేళ్లలో మరో నాలుగు పెట్రోల్ బంకులు నెలకొల్పారు. తాజాగా మరొకటి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. రెండు రాష్ట్రాల మధ్య ధరల్లో రెండు, మూడు రూపాయలుంటే పర్వాలేదు కానీ.. రూ.13కిపైగా ఉంటే ఎలాగని వినియోగదారులు అంటున్నారు.

- వి.కోట

జగనన్న బాదుడు ఎఫెక్ట్



ఏపీ(రూ.ల్లో)		కర్ణాటక	తేడా
పెట్రోల్:	111.33	100.02	11.30
డీజిల్	98.99	86.10	13.80


కర్ణాటకలో వాహనాలతో కిక్కిరిసిన పెట్రోల్ బంకు


పొంతనపల్లె వద్ద ప్రారంభానికి సిద్ధమైన మరో పెట్రోల్ బంకు

నేను దిగుబడి బాగిస్తా



పూతలపట్టు టీడీపీ అభ్యర్థి మురళీమోహన్ ఆదివారం ఐరాల మండలం సంతగేటు వద్ద ప్రచారం చేశారు. వైసీపీ సానుభూతిపరుడైన పద్మనాభరెడ్డి వద్దకెళ్లి ప్రచారంలో భాగంగా కాసేపు ముచ్చటించారు. మామిడి పంటకు ఎన్నిసార్లు మందు కొట్టావని అడగ్గా.. ఐదుసార్లు కొట్టినా దిగుబడి లేదని ఆ రైతు వాపోయారు. 'ఈసారి మురళీ అనే మందును కొట్టి చూడు. బాగా దిగుబడి వస్తుంది' అని ఆ రైతుతో అన్నారు. ఇలా విభిన్నంగా ఓట్లను అడుగుతూ.. ఓటర్లను ఆకట్టుకుంటూ ముందుకు సాగుతున్నారాయన.

- ఐరాల

పింఛన్లకు జగన్ కోత


పింఛను పేరిట గొప్పలు చెప్పే జగన్ ప్రభుత్వం వంచనకు పాల్పడింది. రకరకాల నిబంధనల పేరిట కోతలు విధిస్తూ నిలువునా మోసం చేసింది. ఐదేళ్ల పాలనలో జిల్లాలో దాదాపు 15 వేల నుంచి 25 వేల వరకూ పింఛన్ల సంఖ్యను కుదించింది. 3 లక్షల మందికి పైగా పింఛనుదారులుండగా కోతల అనంతరం 2,74,146 మంది మాత్రమే ఉన్నారు.

- చిత్తూరు (సెంట్రల్)



జగన్ పెంచింది:
నాలుగు విడతల్లో రూ.వెయ్యి
మళ్లీ అధికారంలోకి వస్తే పెంచేది: 2028, 2029లో రూ.250 వంతున రూ.500

చంద్రబాబు పెంచింది:
రూ.200 నుంచి రూ.2000కు
మళ్లీ అధికారంలోకి వస్తే పెన్షన్:
రూ.4000 (ఏప్రిల్ నుంచే అమల్లోకి)



తనిఖీల పేరుతో పింఛన్లు కోత..

తొలి మూడేళ్లలో జగన్ ప్రభుత్వం పారదర్శకత పేరుతో సామాజిక తనిఖీలు చేపట్టి కొంతమేర లబ్ధిదారులను తొలగించింది. ఎన్నికలు దగ్గర పడుతున్నాయని ప్రస్తుతానికి ఈ తనిఖీలను ఆపింది. అర్హులు, అనర్హుల జాబితాను కూడా సచివాలయాల్లో ప్రదర్శించలేదు.

- బియ్యం కార్డు ఆధారంగా కుటుంబంలో ఒకరికే పింఛన్ పరిమితం చేసింది.
- దివ్యాంగులు, డప్పు కళాకారులు, హిజ్రాలకు జగన్ పైసా కూడా పెంచలేదు. ఒంటరి మహిళల వయోపరిమితిని 50 ఏళ్లకు పెంచి అనేక మందిని పింఛన్లకు దూరం చేసింది.

షరతులు వర్తిస్తాయి

పింఛనుదారుల సంఖ్య తగ్గించేందుకు జగన్ ప్రభుత్వం సవాలక్ష షరతులు విధించింది. కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి ఉన్నా, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఉన్నా, 300 యూనిట్ల విద్యుత్ వాడినా, పట్టణాల్లో 750 చదరపు అడుగుల స్థలం ఉన్నా, ఆదాయపు పన్ను చెల్లిస్తున్నా.. నాలుగు చక్రాల వాహనం ఉన్నా, వ్యవసాయ భూమి ఉన్నా పింఛను చెల్లించేది లేదంటూ తేల్చేసింది. హెచ్‌ఐవీ రోగులకు సైతం సామాజిక భద్రత పింఛను దూరం చేసింది.

నెల దాటితే పింఛన్ రాదు.?

ఏ నెల పింఛన్ ఆ నెలలోనే తీసుకోకపోతే మరుసటి నెల ఇవ్వకూడదనే నిబంధన పెట్టింది. ఇతర ప్రాంతాలకు వెళ్లిన కూలీలు, అత్యవసర పనులు, శుభ కార్యాలకు వెళ్ళేవారు, ఆరోగ్య సమస్యలున్నవారు ఈ నిబంధనల కారణంగా ఇబ్బందులు పడుతున్నారు.

జులైలో 7 వేల పింఛన్లు కట్

2022 జులైలో జగన్ సర్కార్ పింఛన్ కోతలకు శ్రీకారం చుట్టింది. ఏకంగా ఏడు వేల పింఛన్లకు కోత పెట్టింది. జనవరి నుంచి జూన్ వరకు కొత్త పెన్షన్ల కోసం 18 వేల దరఖాస్తులు రాగా, 14,307 మందికి మంజూరు చేసింది. 3693 మందికి కోత పెట్టింది. అప్పటికి జిల్లాలో 2,50,594 మంది పింఛనుదారులుండేవారు. కొత్తవి కలుపుకొని 2,64,901 పింఛన్లు ఇవ్వాలి. కొత్తగా పింఛన్లలోనూ 3347 మందిని తొలగించి చివరకు 2,61,554 పింఛన్లు మాత్రమే ఇచ్చింది. దరఖాస్తు చేసుకున్న వారిలో 3693 మందికి, మంజూరు చేసిన వాటిలో 3347 పింఛన్లు మొత్తంగా 7,040 పింఛన్లకు కోత పెట్టింది.

తెలుగుదేశం హయాంలో ఇలా..



కుటుంబంలో ఇద్దరు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలున్నా గత తెలుగుదేశం ప్రభుత్వం పింఛన్ ఇచ్చేంది.

- దివ్యాంగుల పింఛన్‌ను వైకల్య శాతం ఆధారంగా రూ.500 నుంచి రూ.3 వేలు పెంచింది. డప్పు కళాకారులు, హిజ్రాలకు నెలకు రూ.3వేల చొప్పున అందజేసింది.
- పట్టణాల్లో 35 ఏళ్ళు, గ్రామాల్లో 30 ఏళ్ళు దాటిన ఒంటరి మహిళలకు పింఛన్లు మంజూరు చేసింది.
- చేనేత, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులకు పింఛను వస్తుండేది.
- ఏ కారణంగానైనా ఒకటి, రెండు నెలల పాటు పింఛన్ తీసుకోకున్నా తర్వాతి నెలలో బకాయితో కలిపి చెల్లించేది.
- 2014లో రూ.200 ఉన్న పింఛన్ మొత్తాన్ని 2019 నాటికి రూ.2 వేలకు పెంచింది. ఐదేళ్లలో 10 రెట్లు పెరిగింది.

● మీకు తెలుసా?

చూపుడు వేలు లేకుంటే..?



పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎడమచేతి చూపుడు వేలికి సిరా గుర్తు వేస్తారు. రెండోసారి ఓటెయ్యడానికి రాకుండా ఉండేందుకు ఇలా చేస్తారని అందరికీ తెలసిందే. మరి.. ఎవరికైనా చూపుడు వేలు లేకుంటే పరిస్థితి ఏమిటనేది చాలామందికి తెలియదు. అలాంటి వారికి మధ్య వేలికి సిరాగుర్తు వేయవచ్చు. ఆ వేలూ లేకుంటే ఉంగరం వేలు, లేదా చిటికెన వేలు.. చివరకు నాలుగు వేళ్లూ లేకుంటే బొటన వేలుకు సిరా గుర్తుపెడతారు. ఒకవేళ ఎడమ చెయ్యే లేకుంటే.. ఆ ఓటర్లకు కుడిచేతికి ఇదే క్రమంలో సిరాగుర్తు వేస్తారు. రెండు చేతులకూ వేళ్లు లేకపోతే ఎలా? అనే ప్రశ్న రావచ్చు. అలాంటి వారికి వేళ్ల మొదలు లేదా మధ్య భాగం లేదా చేతిపై గుర్తువేస్తారు. భుజాలవరకు చేతులు లేని ఓటర్లకు ఎడమ చెంపపై సిరా గుర్తు పెడతారు.

- చిత్తూరు కలెక్టరేట్

నోట్ దిస్ పాయింట్

మీ ఓటు తెలుసుకోండి

మీకు ఓటు ఉందో లేదో తెలుసుకోవాలంటే.. గూగుల్‌లో ceo ap erolls.ap.gov.in/ name search చేయండి. ఏపీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ పేరుతో ఉన్న పేజీ ఓపెన్ అవుతుంది. ఇందులో మీ జిల్లా, నియోజకవర్గాన్ని ఎంచుకోవాలి. హౌస్ నెంబర్ ఆప్షన్‌లో మీ ఇంటి డోర్ నెంబరు నమోదు చేయాలి. క్యాప్చా ఎంటర్ చేసి సెర్చ్ కొడితే చాలు. ఆ ఇంటి నెంబరులో మొత్తం ఎంతమంది ఓటర్లు ఉన్నారు. వారి పేర్లు, వయస్సు, ఓటరు కార్డు నెంబరు, వారి పోలింగ్ కేంద్రం నెంబరు, వారి ఓటరు వరుస నెంబరు వంటి వివరాలన్నీ వచ్చేస్తాయి. మీ ఓటు కూడా కనిపిస్తుంది. మీ కుటుంబ సభ్యుల పేర్లు కాకుండా అపరిచితుల పేర్లుంటే అవి దొంగఓట్లని లెక్క. ఒకవేళ ఆ డోర్‌నెంబరులో గతంలో మీ ఓటు ఉండి, ఇప్పుడు కనిపించకపోతే మీ ఓటు పోయినట్లే.



- చిత్తూరు కలెక్టరేట్

తమిళ నేస్తం

చిత్తూరు చరిత్ర

తెలుగు, తమిళ భాషలు మిళితమై.. భిన్న సంస్కృతులు, సంప్రదాయాల మేళవింపు చిత్తూరు నియోజకవర్గ ప్రజల జీవన శైలి. పాడి, కోళ్ల పరిశ్రమలతో పాటు మామిడిపై ఎక్కువమంది ఆధారపడి జీవనం సాగిస్తుంటారు. తమిళ ప్రభావం అధికంగా ఉన్న ఈ నియోజకవర్గంలో గతంలో డీఎంకే, ఏఐఏడీఎంకే పార్టీల తరఫున అభ్యర్థులు పోటీ చేయడం విశేషం. నాడు సినీ నటుడు ఎంజీ రామచంద్రన్ చిత్తూరులో ప్రచారం చేయడం ఇక్కడి తమిళ ప్రభావాన్ని చాటుతుంది. కాగా 1989, 1994, 1999 ఎన్నికల్లో సీకేబాబు వరుసగా విజయం సాధించి హాట్రిక్ కొట్టారు. జిల్లా కేంద్రమైనా ఇక్కడి నుంచి ఇప్పటివరకూ ఎవరినీ మంత్రి పదవి వరించలేదు.

ఎమ్మెల్యేలు

- 1952- పి. చిన్నమ్మరెడ్డి- కాంగ్రెస్
- 1953- సింగారం- కృషికర్‌లోక్ పార్టీ
- 1955- పి. చిన్నమ్మరెడ్డి- కాంగ్రెస్
- 1962- సీడీ నాయుడు (స్వతంత్రపార్టీ)
- 1967- డి. ఆంజినేయుడు నాయుడు- కాంగ్రెస్
- 1972- డి. ఆంజినేయుడు నాయుడు- కాంగ్రెస్
- 1978- ఎన్‌పీ వెంకటేశ్వరచౌదరి- జనతా పార్టీ
- 1983- ఎన్‌పీ ఝాన్సీలక్ష్మి- టీడీపీ
- 1985- ఆర్. గోపినాథ్- కాంగ్రెస్
- 1989- సీకే బాబు (ఇండిపెండెంట్)
- 1994- సీకేబాబు- కాంగ్రెస్
- 1999- సీకేబాబు- కాంగ్రెస్
- 2004- ఏఎస్ మనోహర్- టీడీపీ
- 2009- సీకేబాబు- కాంగ్రెస్
- 2014- డీఏ సత్యప్రభ- టీడీపీ
- 2019- ఆరణి శ్రీనివాసులు- వైసీపీ



- చిత్తూరు

నియోజకవర్గ పరిధి: చిత్తూరు అర్బన్, చిత్తూరు రూరల్, గుడిపాల మండలాలు

నియోజకవర్గ ఆవిర్భావం: 1952

ఎన్నికలు జరిగివి: 16 సార్లు

- ఓటర్ల సంఖ్య: 201741, ● పురుషులు: 97765
- మహిళలు: 103023, ● ఇతరులు: 34 మంది
- సర్వీసు ఓటర్లు: 868, ● ఎన్ఆర్ఐ ఓటర్లు:51

ఇన్‌సైడ్

వైసీపీలో నైరాశ్యం!

బుజ్జగింపులు.. 'పంపిణీలు' ఫలించక అసహనం



ఐదేళ్ల పాలనలో మీకు ఏమీ చేయలేకపోయాం. నిజమే. ఇప్పుడు ఎన్నికల వేళ మీరు అసంతృప్తితో కూచుంటే పార్టీ కుదేలవుతుంది. మీకు ఏదో ఒక సాయం అందేలా చూస్తా. జనంలోకి వెళ్లి పనిచేయండి. మీలో మీరు విభేదాలతో కొట్టుకుని రచ్చకు ఎక్కొద్దు.

- కుప్పం, శాంతిపురంలలో ఇటీవల జరిగిన గ్రామ స్థాయి ప్రజాప్రతినిధుల సమావేశంలో కొందరిని విడిగా పిలిపించి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన బుజ్జగింపుల సారాంశమిది.

మీలో మీరు ఇంకా కొట్లాడుకుంటూనే ఉంటారా? పార్టీకోసం పనిచేయరా? ఎందుకు నా కడుపు కాలస్తారు? పనిచేస్తే చెయ్యండి. లేకపోతే ఇంట్లో పడుకోండి. నాకుమాత్రం ద్రోహం చేయకండి.

- శాంతిపురంలో శనివారం సాయంత్రం ఆ మండల అధికార పార్టీ సర్పంచులు, ఎంపీటీసీల సమావేశంలో అభ్యర్థి భరత్ చేసిన వ్యాఖ్యలివి.

సొంత పార్టీ నేతలకు పది రోజుల కిందట మంత్రి పెద్దిరెడ్డి బుజ్జగింపులు.. ఒక రోజు కిందట అభ్యర్థి భరత్ అసహనం.. వీటిమధ్య ఏం జరిగింది? వైసీపీ ఎందుకంత నైరాశ్యంలోకి వెళ్లిపోతోంది? దీని వెనుక పరిణామాలను పరిశీలిస్తే..

- కుప్పం

కుప్పంలో వైసీపీ పైకి ఎన్ని మాటలు చెబుతున్నా పార్టీ పరిస్థితి తీసికట్టుగా మారుతోందన్నది నిజం. ఈనెల 24న భరత్ నామినేషన్ సందర్భంగా ర్యాలీ అనుకున్నంతగా సక్సెస్ కాకపోవడంపై ఆ పార్టీలో అంతర్మథనం జరుగుతోంది. నిజానికి ఫిబ్రవరి 26న సీఎం జగన్ కుప్పం పర్యటనకు ముందే వైసీపీలో లుకలుకలు బయటకు వచ్చాయి. తమకు గుర్తింపు లేకపోవడం, ఒక్క అభివృద్ధి పనీ జరగకపోవడం, ఎన్ని ఆందోళనలు చేసినా నీటి ట్యాంకర్లకు బిల్లులు ఇవ్వకపోవడంతో అధికార పార్టీ నేతలు తీవ్ర అసహనంతో ఉన్నారు. సీఎం సభను బహిష్కరించాలని అప్పట్లో అంతర్గత సమావేశాలు నిర్వహించారు. అప్పట్లో వారిని మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్సీ భరత్ వారిని బుజ్జగించారు. నీటి బిల్లులు విడుదలయ్యాయి. ఇక, ఆర్థిక సాయం కూడా భారీగా చేశాకనే వారంతా చల్లబడినట్లు అప్పట్లో ప్రచారమైంది. సీఎం సభకు వీరంతా హాజరైనా.. అనుకున్నంతగా జన సమీకరణ జరగలేదు. దీనికి గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడమే కారణమని తేల్చారు. తర్వాత దశలో వారిని బుజ్జగించే ప్రయత్నాలు మొదలయ్యాయి.

ఐదేళ్లలో మాకేం ఒరిగింది?

అధికారంలోకి వచ్చాక తమకు ఏమి ఒరిగిందంటూ నెల క్రితం ఎమ్మెల్సీ భరత్ నిర్వహించిన సమావేశంలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు నిలదీశారు. ఈ క్రమంలో పది రోజుల కిందట మంత్రి పెద్దిరెడ్డి నిర్వహించిన సమావేశాల్లోనూ తమ అసంతృప్తిని వ్యక్తపరచడంలో వీళ్లు ఏమాత్రం తగ్గలేదు. మరీ తీవ్ర అసంతృప్తిలో ఉన్న గ్రామస్థాయి ప్రజాప్రతినిధులను పిలిపించి పెద్దిరెడ్డి బుజ్జగించాల్సి వచ్చింది. ఆ తర్వాత వీళ్లనూ సంతృప్తిపరిచారు. అయినా, ప్రచారాల్లో వారి ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంటోంది. శనివారం జరిగిన సమావేశంలో వారిపై భరత్ మండిపడటానికి కారణం ఇదేనని తెలిసింది. చేయాల్సిన 'సాయం' చేసినా దూరంగా ఉండిపోవడం ఏమిటని నిలదీసినట్లు సమాచారం. ఈ పరిణామాలతో భరత్ పూర్తిగా నైరాశ్యంలోకి జారిపోయినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఏం చేశారని వెళ్లాలి?

'ఈ ఐదేళ్లలో గ్రామాలలో ఒక్క అభివృద్ధి పనీ జరగలేదు. జనమేమో ఇంటి ముందు రోడ్డు ఏమైందని, కాలువ ఎందుకు కట్టలేదని నిలదీస్తున్నారు. పంచాయతీల స్థాయిలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి నేతల భూ కబ్జాలు, అమాయకులపై దాడులు, దౌర్జన్యాలు ఎక్కువయ్యాయి. ఇలాంటప్పుడు ఓట్ల కోసం జనం ముందుకు ఏ నాయకులైనా ఏ ముఖం పెట్టుకుని వెళతారు' అని వైసీపీ కార్యకర్తలే అంటున్నారు.


1962 నుంచీ రైల్వేకోడూరు ఎస్సీ నియోజకవర్గం అయినా...

అగ్రవర్ణాలదే రాజ్యం

మొదటి ఎమ్మెల్యే పంజం నరసింహారెడ్డి ● కీలుబొమ్మల్లా దళిత ఎమ్మెల్యేలు ● ఇదీ నియోజకవర్గం తీరు

రైల్వేకోడూరు, ఏప్రిల్ 28: ఆది నుంచి రైల్వేకోడూరు ఎస్సీ నియోజకవర్గంగా ఉంది. పేరుకే ఎస్సీ నియోజకవర్గం. మొత్తం పెత్తనమంతా అగ్రవర్ణాల చేతిలో ఉంటోంది. దళిత ఎమ్మెల్యేలు కీలు బొమ్మలుగా ఉంటున్నారు. రాజంపేట-రైల్వేకోడూరు సంయుక్తంగా ఓసీ నియోజకవర్గంగా ఉండేది. నాడు అనంతరాజుపేట పంచాయితీ వాసి పంజం నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆయన నిస్వార్థ రాజకీయాలు చేశారని సీనియర్ సిటిజన్లు వివరిస్తుంటారు. వీరి కుటుంబం పేదలకు భూదానం చేశారు. పంజం కుంటుంబీకులు కొన్ని వందల ఎకరాలను ఉద్యాన పరిశోధన స్థానం కోసం భూములు ఇచ్చారు. ప్రస్తుతం అనంతరాజుపేటలో ఉద్యాన పరిశోధనాస్థానం, ఉద్యాన యూనివర్సిటీ ఉంది. రైతులకు ఎంతో ఉపయుక్తంగా మారింది. పంజం నరసింహారెడ్డి వాడిన కుర్చీ, ల్యాంపు, గడియారం తదితరాలను నేటికీ వారి కుటుంబ సభ్యులు భద్రపరిచి ఉన్నారు. తర్వాత రాను, రాను దళితులు, గిరిజనుల ఓటు శాతం పెరగడంతో 1962 నుంచి రైల్వేకోడూరు ఎస్సీ నియోజకవర్గంగా ఏర్పడింది. 1962 నుంచి 1967 వరకు నిడిగంటి పెంచలయ్య, 1972లో గుంటి శ్రీరాములు, 1978లో నిడిగంటి వెంకటసుబ్బయ్య ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1983 నుంచి 1999 వరకు టీడీపీ విజయ పథంలో నడిచింది. 1983లో శెట్టిపల్లె శ్రీనివాసులు, 1985 నుంచి 1989 వరకు తూమాటి పెంచలయ్య, 1994లో వడ్డి చెన్నయ్య, 1999లో సోమినేని సరస్వతి విజయం సాధించారు. మహిళల కోటాలో చంద్రబాబు నాయుడు ఆమెకు రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి పదవి ఇచ్చారు. 2004లో గుంటి వెంకటేశ్వరప్రసాద్, 2009లో కొరముట్ల శ్రీనివాసులు గెలుపొందారు. తర్వాత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మృతి చెందడంతో వైఎస్ జగన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన వైసీపీలోకి కొరముట్ల శ్రీనివాసులు మారారు. తర్వాత జరిగిన ఎన్నికల్లో 2012, 2014, 2019లో ఆయనే వరుసగా గెలుపొందారు. ప్రస్తుతం ఐదో పర్యాయం పోటీ చేస్తున్నారు. పేరుకే దళిత ఎమ్మెల్యేలు ఎన్నికలకు పెట్టుబడి పెడుతున్నారు కాబట్టి పెత్తనం మొత్తం అగ్రవర్ణాల చేతిలోనే ఉండిపోయింది. ఫలితంగా దళిత ఎమ్మెల్యేలు అగ్రవర్ణాల చేతుల్లో పావులవుతున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపిక మొదలు డబ్బు పెట్టుబడి వరకు అగ్రవర్ణాల నేతలే చూసుకుంటున్నారు. దళిత ఎమ్మెల్యేలు ప్రచారానికి మాత్రమే వెళ్లాల్సి ఉంటుంది. రైల్వేకోడూరు ఎస్సీ నియోజకవర్గం అయినా జిల్లాలో ప్రధాన భూమికగా ఉంటోంది. గతంలో నేతలు నిస్వార్థంగా పని చేసినా ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. గతంలో ఎన్నికలు చాలా సులభంగా, సాఫీగా, డబ్బుతో ముడి పడకుండా రాజకీయాలు చేసే వారు. ప్రస్తుతం అటువంటి పరిస్థితులు కనిపించడం లేదు. కేవలం డబ్బుతోనే రాజకీయాలు నడుస్తున్నాయి. గత రోజుల్లో ప్రచారానికి వెళితే ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. ప్రస్తుత రోజుల్లో డబ్బు పెట్టి ప్రచారాలు చేయించుకునే పరిస్థితి ఏర్పడిందని రాజకీయ వేధావులు చెబుతున్నారు. నాడు ఎన్నికల్లో అభ్యర్థి, పలువురు నేతలు ప్రచారాలు చేసే వారు. ప్రస్తుతం హంగు ఆర్భాటాలతో కుటుంబంలో ఎంత మంది ఉంటే అందరూ ప్రచారాలు సాగిస్తున్నారు. నాడు ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి నాయకులు వచ్చే వారని మేధావులు అంటున్నారు.


అప్పటి అసెంబ్లీ ఆవరణలో తోటి ఎమ్మెల్యేలతో పంజం నరసింహారెడ్డి







అప్పటి ఎమ్మెల్యే పంజం నరసింహారెడ్డి వినియోగించిన ల్యాంప్, గోడగడియారం


పంజం నరసింహారెడ్డి


గుంటి శ్రీరాములు


నిడిగంటి వెంకటసుబ్బయ్య


శెట్టిపల్లి శ్రీనివాసులు


తూమాటి పెంచలయ్య


వడ్డీ చెన్నయ్య


సోమినేని సరస్వతి


గుంటి వెంకటేశ్వర ప్రసాద్

రాజంపేట-రైల్వేకోడూరు సంయుక్త నియోజకవర్గం ఎమ్మెల్యేగా పంజం నరసింహారెడ్డి స్వతంత్ర

1962	నిడిగంటి పెంచలయ్య	స్వతంత్ర
1967	నిడిగంటి పెంచలయ్య	స్వతంత్ర
1972	గుంటి శ్రీరాములు	కాంగ్రెస్
1978	నిడిగంటి వెంకటసుబ్బయ్య	జనత
1983	శెట్టిపల్లె శ్రీనివాసులు	టీడీపీ
1985	తూమాటి పెంచలయ్య	టీడీపీ
1989	తూమాటి పెంచలయ్య	టీడీపీ
1994	వడ్డి చెన్నయ్య	టీడీపీ
1999	సోమినేని సరస్వతి	టీడీపీ
2004	గుంటి వెంకటేశ్వరప్రసాద్	కాంగ్రెస్
2009	కొరముట్ల శ్రీనివాసులు	కాంగ్రెస్
2012	కొరముట్ల శ్రీనివాసులు	కాంగ్రెస్
2014	కొరముట్ల శ్రీనివాసులు	వైసీపీ
2019	కొరముట్ల శ్రీనివాసులు	వైసీపీ

రెండుగంటల ప్రచారానికి రూ.200

పనుల్లేని కాలంలో ఊరట



చెన్నూరు, ఏప్రిల్ 28: ఎన్నికల ప్రచారాల కాలం కొందరికి చిన్నపాటి ఉపాధిని స్తోంది. 2గంటలు ప్రచారానికి వస్తే రూ.200 ఇస్తామంటూ ప్రధాన పార్టీలన్నీ వారి వారి అనుచరులకు పురమాయించి ఖాళీగా ఉన్న జనాలను రప్పించుకుంటున్నారు. ప్రచారానికి వస్తే వేసవి కాలం కాబట్టి సాయంత్రం 2గంటలు వచ్చి మాతో తిరగండి, మీరు చేయాల్సిందేమీ లేదు. మావద్దఉంది అర్థబలం మా వెనుక అంగబలం ఉన్నట్లు చూపించుకునేందుకే. మా అనుచరులు తీసుకువస్తారు, ఏదో ఈ రెండుగంటలు అలా గడిచిపోతుంది. మా వెనుక ఇంత మంది ఉన్నారని చెప్పుకునే విధంగా చెన్నూరులో ప్రచారం సాగుతోంది. ఏదైతేనేం అలా రెండుగంటలు వెళితే రూ. 200 వస్తాయి కదా అని ఇంట్లో భార్య, భర్త, పిల్లలు సైతం ప్రచారానికి వెళ్లడం, ఆ పూటకు నేతలకు జై కొట్టడం, రూ.200 తెచ్చుకోవడం. ఇదీ కొద్దిరోజులుగా జరుగుతున్న తంతు. ఈవేసవిలో రబీ సీజను కూడా పూర్తికావడం, వ్యవసాయ పనులు లేక ఎండలకు ఉపాధి పనులకు వెళ్లలేక ఇబ్బంది పడుతున్న వారికి ఇదొక అవకాశం. దీంతో రోజూ ఎవరు పిలుస్తారా అని ఎదురు చూడడం జరుగుతోంది. పైగా పార్టీలకు జనాలను సమీకరించుకునేందుకు మండలంలో ప్రతి ప్రాంతంలో కొందరు నేతల అనుచర గణం ఉంటున్నారు. వారికి పురమాయిస్తే వారికి కూడా అంతో ఇంతో ఖర్చులకు డబ్బు ఇస్తే ఖాళీగా ఉన్న వారిని ప్రచారానికి తీసుకువస్తున్నారు. దీంతో ఒక రోజుకు ప్రచారం వస్తే ఆ పూట ఆనందంగా గడిచే పరిస్థితి ప్రస్తుతం ఉంది. దీంతో ప్రచారాలకు వచ్చేవారంతా ఎన్నికల అధికారలకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఎందుకంటే గతంలో తక్కువ రోజులే ప్రచారాలకు గడువు ఉండేది. ఈ మారు ఎక్కువ రోజులు ఉండడం, మండుటెండలు పెరగడంతో ఈ ప్రచారం కడుపు నింపడానికి అవకాశంగా ఉండడంతో పేదలు సంతోషపడుతూ సాయంత్రం వేళ ప్రచార నేతలకు జై కొడుతూ తిరుగుతున్నారు.

వీరశివారెడ్డి రూటే వేరబ్బ...

మూడు నెలల్లో రెండు పార్టీల్లోకి చేరిక



(కడప - ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి రూటే వేరబ్బ అంటూ పొలిటికల్ హీట్‌లో చర్చ నడుస్తోంది. మూడునెలల్లోనే వీరశివారెడ్డి రెండు పార్టీల అధినేతల సమక్షంలోనే కండువా కప్పుకోవడం చర్చనీయాంశమైంది. వీరశివారెడ్డి కమలాపురం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019ఎన్నిక ల్లో టీడీపీలోకి వచ్చిన ఆయన కమలాపురం టికెట్ ఆశించారు. అయితే చివరి నిమిషం లో వైసీపీలోకి జంప్ అయిపోయారు. మళ్లీ ఐదేళ్ల తరువాత జనవరి చివరి వారంలో టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. కమలాపురం టికెట్ కోసం ఆశించి భంగపడ్డారు. ఇటీవలే ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, టీడీపీ నేత బీద రవిచంద్ర వీరశివారెడ్డితో ప్రొద్దుటూరులో మంతనాలు జరిపారు. ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి సముచిత స్థానం కల్పిస్తే టీడీపీలో కొనసగుతామని హామీ ఇచ్చారు. అయితే 25న పులివెందుల లో సీఎం జగన్ సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. సరిగ్గా 2019లో ఇలాగే టీడీపీ నుంచి వైసీపీలోకి జంప్ అయ్యారు. ఈ సారి కూడా సేమ్‌సీన్ రిపీట్ కావడంతో ఎంతైనా వీరశివారెడ్డి రూటే వేరబ్బా అంటున్నారు.

మద్దతు మీకే.. మాకేం ఇస్తారూ...?

● సామాజిక వర్గం నేతల డిమాండ్లు

మైదుకూరు, ఏప్రిల్ 28: సామాజిక వర్గం నేతల డిమాండ్లతో అభ్యర్థులు బేజారెత్తిపోతున్నారు. తమ వర్గం ఓట్లు వేయించాలంటే ఎంత ఇస్తారంటూ ప్రత్యర్థులు ఇరువురితోనూ బేరసారాలకు దిగుతున్నారు. అభ్యర్థుల ఆర్థిక పరిస్థితిని బట్టి 5 నుంచి రూ. 10లక్షలు, అన్ని ఖర్చులు పెట్టుకోవాలంటూ అల్టిమేటం జారీ చేస్తున్నారు. వార్డుల వారీ చేరికల పేరుతో అభ్యర్థుల నుంచి నగదు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే తమకు గౌరవం ఇవ్వడం లేదని బురద చల్లటం అనవాయితీ. వీరికి డబ్బు ఇస్తే ఓట్లు వేయించగలరా లేదా అని అభ్యర్థులు కూడా ఆరా తీస్తున్నారు. ఓట్లు రాలతాయి అనుకుంటే కొంత మొత్తం ఇచ్చేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులు సిద్ధమవక తప్పడం లేదు.

గల్ఫ్ ఓట్లు గట్టెక్కించేనా ?

ఉమ్మడి జిల్లాల్లో సుమారు లక్ష మంది ప్రవాసీలు ● వలస ఓట్లపై వేట
● గల్ఫ్, బెంగళూరు, హైదరాబాద్, ఇతర ప్రాంతాలపై గురి
● వలసవాసులతో నేతల సమావేశాలు


ఒక్కో నియోజకవర్గం నుంచి సుమారు 10వేల మంది ఓటర్లు గల్ఫ్‌లోనే ఉన్నారు.

బద్వేలుటౌన్, ఏప్రిల్ 28: సార్వత్రిక ఎన్నికలను ప్రవాస భారతీయుల ఓట్లు గట్టెక్కిస్తాయని అంచనాలో నేతలున్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు లక్షకు పైచిలుకు ప్రవాస భారతీయులు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో వలస ఓటర్లపై అధినేతలు దృష్టిసారించారు. ఎన్నికల గడువు దగ్గర పడుతుండడంతో అభ్యర్థులు ఒక్కోవర్గం ఓట్లను రాబట్టుకునే పనిలో పడ్డారు. వైసీపీ ప్రజావ్యతిరేకతే టీడీపీ, బీజేపీ, జనసేనలకు కలసి వస్తుందని ఆశిస్తున్నారు. ఇప్పటికే పలువురు ప్రథమ, ద్వితీయ శ్రేణి నేతలు ప్రవాస భారతీయులతో సమావేశాలు ఏర్పాటు చేయడం, వారిని భారత్‌కు రప్పించే పనిలో పడ్డారు. అయితే పనులు వదులుకుని వారు ఇక్కడికి వచ్చేందుకు సమ్మతిస్తారో లేదో వేచిచూడాలి మరి....

సార్వత్రిక ఎన్నికలు టీడీపీ, వైసీపీకి నువ్వానేనా అనే విధంగా మారాయి. ముఖ్యంగా బద్వేలులో టీడీపీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, వైసీపీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, వైసీపీ ఎమ్మెల్యే డాక్టర్ సుధకు కీలకంగా మారాయి. కూటమిలో భాగంగా పొత్తు ధర్మంలో బద్వేలు ఎమ్మెల్యే టికెట్‌ను బీజేపీ అభ్యర్థి బొజ్జా రోశన్నకు కేటాయించారు. అయితే కూటమి అభ్యర్థి బొజ్జా రోశన్న గెలుపు భారాన్ని భుజాన వేసుకున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితేష్ కుమార్‌రెడ్డి నియోజకవర్గంలో పల్లెపల్లెకూ పాద యాత్ర చేసి ప్రజలు, నేతల్లో నయాజోష్ తెప్పించారు. బద్వేలు నియోజకవర్గ ప్రాంతంలో వర్షాలు లేనికారణంగా వ్యవసాయం దెబ్బతిని పెట్టుబడులు చేతికి అందక, పరిశ్రమలు లేక నియోజకవర్గ ప్రజలు కువైట్, సౌదీ అరేబియా, మస్కట్, దుబాయ్, హైదరాబాదు, బెంగుళూరు, చెన్నై ఇతర ప్రాంతాలకు వలసలబాట పట్టారు. దీంతో ప్రవాసీయులను నేతలు కలుసుకుని బొజ్జా రోశన్న గెలుపు కోసం సహకరించాలని కోరారు. గల్ఫ్ దేశాల్లో ప్రమాద వశాత్తు మరణించిన ప్రవాసీయుల మృతదేహాలను స్వగ్రామాలకు చేర్చేందుకు టీడీపీ ప్రభుత్వం చేసిన కృషితో ప్రజలకు టీడీపీ దగ్గరైంది. సార్వత్రిక ఎన్నికల సమయానికి నియోజకవర్గం నుంచి సుమారు 10వేల మంది పైనే ఓటర్లు గల్ఫ్ లోనే ఉన్నారు. వారిపై ఆధారపడిన కుటుంబాల సంఖ్య ఎక్కువే. అందువలన వారిని, వారి కుటుంబ సభ్యుల ను బొజ్జ రోశన్న గెలుపు కోసం కృషిచేయాలని ప్రవాసీయుల ను కోరే అవకాశం ఉంది.



కలసపాడు, కాశినాయన, బద్వేలు, పోరుమామిళ్ల, బి.కోడూరు, అట్లూరు, గోపవరం మండలాలకు చెందిన పలువురు బెంగుళూరుకు వలస వెళ్లారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలే కాకుండా హోటల్ మేనేజ్‌మెంట్, కాంట్రాక్ట్, పీజీలు, కూలి పనులు చేసుకుం టూ నియోజకవర్గ వాసులు ఎక్కువ మంది అక్కడే నివశిస్తున్నారు. వారిని కలిసి బొజ్జ రోశన్న గెలుపు కోసం కృషిచేయాలని కోరుతున్నారు. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు కూడా కలిసి వస్తాయని కోటి ఆశలతో ఆలోచిస్తోంది. అన్ని ప్రధాన పార్టీలకు ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారగా, ప్రధాన పార్టీల అభ్యర్థులు జిల్లాలో ప్రవాసీల ఓట్లపైనే ఆశలు పెంచుకుంటున్నారు.



గల్ఫ్‌లో భారీగా...

ఉమ్మడి జిల్లా నుంచి గల్ఫ్‌కు వెళ్లిన వారి సంఖ్య లక్షమందికి పైగానే ఉంటుంది. రాష్ట్రంలో, ఉమ్మడి జిల్లా నుంచి ఉపాధి నిమిత్తం భారీగా దాదాపు మూడు దశాబ్దాలకు ముందే ఈ ప్రాంతీయులు గల్ఫ్‌కు వెళ్లారు. ప్రధానంగా కడప, బద్వేలు, రాజంపేట, రైల్వేకోడూరు, ఒంటిమిట్ట, భాకరాపేట, ప్రొద్దుటూరు, మైదుకూరు, పోరుమామిళ్ల, కమలా పురం తదిదర నియోజకవర్గాల నుంచి ఎక్కువగా గల్ఫ్ దేశాలైన మస్కట్, దుబాయ్, కువైట్, సౌదీ అరేబియా, కత్తర్ దేశాలకు వలసవెళ్లారు.

అనేక ఏళ్లగా అక్కడ ఉన్నప్పటికీ సార్వత్రిక ఎన్నికల సమయానికి అక్కడ ఉన్న ప్రవాసీయులు ఇక్కడికి వచ్చి ఓటు వేస్తుంటారు.

మొగ్గు ఎవరివైపో

ఉమ్మడి జిల్లాలో గల్ఫ్ కుటుంబాల సభ్యులు అభ్య ర్థుల గెలుపోటములను శాసించే అవకాశం ఉంది. దీంతో అన్ని ప్రధాన రాజకీయపార్టీలు గల్ఫ్ జపం చేస్తున్నాయి. గల్ఫ్ బాధితులను ఆదుకుంటామని హామీలను ఇస్తున్నాయి. అయితే గల్ఫ్ ఓటర్లలో మొగ్గు ఎవరికి ఉంటుందనేది అన్ని నియోజక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గల్ఫ్‌లో ఉన్న వారిని కలసుకుని వారి ఓట్లను అభ్యర్థించడంతో వారి కుటుంబసభ్యుల ద్వారా తమకే ఓట్లు వేయా లని నేతలు కోరారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ప్రవాసీయుల ఓట్లు కీలకంగా మారనున్నాయి.

ఎంసీసీ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయండి

జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు బానుదాస్ పాలవె

కడప(కలెక్టరేట్) ఏప్రిల్ 28: సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కు సంబంధించి ఓటర్లను మభ్యపెట్టే చర్యలు, ఎంసీసీ ఎన్నికల కోడ్ ఉల్లంఘన అంశాలపై వెంటనే ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు బానుదాస్ పాలవె తెలిపారు. బద్వేలు, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు నియోజకవర్గాల్లో పర్యవేక్షణ నిమిత్తం జిల్లాకు చేరుకున్న ఆయన ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలోని ఎఫ్-3 లో రోజూ ఉదయం 8-30 గంటల నుంచి 10-30 గంటల వరకు అందుబాటులో ఉంటారని, నేరుగా కానీ,సెల్ ద్వారా 8712644924కు ఫిర్యాదు చేయాలన్నారు.

అక్కడా వారే... ఇక్కడా వారే



కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 28: ఎన్నికలు వచ్చాయంటే కొందరికి పండుగే. ఎన్నికలప్పుడు వీరు చేసే హడావుడి అంతా ఇంతా కాదు. ఆ పార్టీ, ఈ పార్టీ అనే తేడా లేకుండా అన్ని చోట్ల వీరే కనిపిస్తుంటారు. ఎక్కడికి వెళ్లినా పాదరసంలా వారితో అంటుకుపోతారు. అభ్యర్థి విజయం కోసం పనిచేస్తున్నట్లు బిల్డప్ ఇస్తుంటారు. ఉదయం ఓ పార్టీ అభ్యర్థి వద్ద హడావుడి చేసి సాయంత్రానికి మరో పార్టీ వద్ద అదే హడావుడి చేస్తారు. ఇలాంటివి రాజకీయాల్లో సహజమే. కానీ గతంలో అలాంటి వారిని ఇట్టే కనిపెట్టేసేవారు. ఎందుకంటే వారి సంఖ్య చాలా పరిమితంగా ఉండేది. ఈ సారి కడప నియోజకవర్గంలో వీరి సందడి ఎక్కువగా కనిపిస్తోంది. టీడీపీ అభ్యర్థి మాధవీ రెడ్డి, వైసీపీ అభ్యర్థి అంజద్‌బాషా ఇద్దరూ ప్రచారాల్లో ఇటువంటి వారు తరచూ కనిపిస్తున్నారు. దీంతో వీరి ఆటలు సాగుతున్నాయి.

జాతీయ పార్టీలకే ఈవీఎంలో తొలి ప్రాధాన్యత



కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 28: ఈవీఎంలో తొలుత గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర పార్టీల అభ్యర్థులకు ప్రాధాన్యతనిస్తారు. నామినేషన్ పత్రాల్లో తమ పేరు, ఇంటి పేరు నమోదు చేయడంలో ఒక్కొక్కరు ఒక్కో పద్ధతి అవలంభిస్తారు. అందుకే నామినేషన్లు ఈవీఎంలలో అభ్యర్థి పేరు ఎలా ఉండాలని కోరుకుంటారో ప్రత్యేకంగా రాసి ఇవ్వాలని అధికారులు సూచిస్తారు. దాని ఆధారంగా ఈవీఎంలో సదరు అభ్యర్థికి చోటు కేటాయింపునకు చర్యలు తీసుకుం టారు. అభ్యర్థుల ప్రాధాన్యతక్రమాన్ని నిర్ధారించేందుకు అధికారులకు ఇదే ఆధారం. ప్రాధాన్యతక్రమాన్ని నిర్ధారించేందుకు మొదట జాతీయ పార్టీల అభ్యర్థుల పేర్లను పరిశీలిస్తారు. వారు ఇచ్చిన పేర్లలో మొదటి అక్షరాలను పరిశీలించి తెలుగు వర్ణమాలలోని అక్షరాలు, గుణింతాలు ఆధారంగా వరుస క్రమాన్ని నిర్ధారిస్తారు. జతీయ పార్టీల అభ్యర్థులను గుర్తించి వారికి వరుస నెంబరు కేటాయించిన తరువాత గుర్తింపు పొందిన రాష్ట్రపార్టీ అభ్యర్థులను నమోదు చేస్తారు. ఒకటి కన్నా ఎక్కువ రాష్ట్ర పార్టీ అభ్యర్థులుంటే వారు ఇచ్చిన పేరు వివరాల ఆధారంగా తెలుగు వర్ణమాలను అనుసరించి వరుసలో కేటాయిస్తారు.

పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు గడువు పొడిగింపు

పులివెందుల టౌన్, ఏప్రిల్ 28:సార్వత్రిక ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించిందని ఎన్నికల డీటీ జగదీష్ పేర్కొన్నారు. ఈనెల 26వరకు పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేది. అయితే వివిధ కారణాలు, కొంత గందరగోళం నెలకొన్న నేపథ్యంలో చాలా మంది పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోలేకపోయారు. దీంతో దరఖాస్తు గడువును మే 1 వరకు పొడిగించినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో పనిచేసే ఉద్యోగులు, ఉపాధ్యాయులకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందని, ఇతర జిల్లాల్లో పనిచేసే వారికి ఉండదని డీటీ పేర్కొన్నారు. జిల్లాలో కాని, నియోజకవర్గాల్లో అయిన ఎవరైనా పోస్టల్ బ్యాలెట్‌కు ఫారం-12 దరఖాస్తు చేసుకోని వారు పనిచేసే నియోజకవర్గాల ఆర్వోలకు దరఖాస్తు అందజేయాలని ఆయన తెలిపారు.

ప్రచారం కొత్త పుంతలు



కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 28: ఒకప్పుడు ఎన్నికలు వస్తే ఒకటే హవా ఉండేది. ప్రచార పద్ధతులు కూడా విలక్షణంగా ఉండేది. గోడల మీద పెద్దపెద్ద అక్షరాలతో అభ్యర్థి పేరు, పార్టీ గుర్తు రాయించేవారు. వీధివీధినా పార్టీ కార్యాలయాలు వెలిసేవి. జెండాలతో ఊరూ వాడా నిండిపోయేది. రిక్షాల్లో ప్రచార హోరు అబ్బో. మామూలుగా ఉండేది కాదు. ఇప్పుడు అవన్నీ కనుమరుగయ్యాయి. ఎన్నికల సంస్కరణలు, సోషల్ మీడియా విస్తృతంగా విస్త రించిన నేటి కాలంలో ఎన్నికల ప్రచారంతో నయా ట్రెండ్ నడుస్తోంది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు వచ్చాయంటే చాలు పల్లెలు, పట్టణాల్లో రాజకీయ పార్టీల జెండాలు, గోడ మీద రాతలు, బ్యానర్లు అబ్బో. ఒకటే సందడి. పార్టీ కార్యాలయాల వద్ద ఎంతో హడావుడి కనిపించేది. పెయింటర్లు జెండాలు తయారు చేసేవారికి చేతి నిండా పని. జేబునిండా డబ్బు వచ్చేది. జేబులకు పెట్టుకునే కాగితంతో తయారు చేసిన ప్రధాన పార్టీల గుర్తులు ముద్రించి బ్యాడ్జిలను కార్యకర్తలకు పంపిణీ చేసేవారు. రెండు మూడు ఎన్నికల నుంచి పాత కాలం నాటి జెండాలు, బ్యానర్లు గోడలపై పార్టీల అభ్యర్థుల పేర్లు ఎక్కువగా కనిపించడంలేదు. మారిన కాలానికి ఎన్నికల సంస్కరణలు తోడవడంతో బహిరంగ ప్రచారంపై కొద్దిపాటి నిషేధం నెలకొంది. అయితే ఇప్పుడు అంతా హైటెక్ ప్రచారం. సోషల్ మీడియా యుగం కావడంతో అభ్యర్థులు ఎక్కువగా ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్, ప్రతి ఒక్కరి చేతిలో మొబైల్ ఫోను ఉండడంతో వాయిస్ మెజేస్‌ల ట్రెండ్ వచ్చింది. వాట్సాప్ ఛానెల్, ఇప్పుడు ఫోన్ కాల్స్ చేసి ఫోన్సు చేసి మరీ ఓట్లు అడుగుతున్నారు. అభ్యర్థుల వీడియోలు మెసేజ్‌లతో ఫోన్ కాల్స్ నిండిపోతున్నా యి. దీంతో ఓటర్లు ఎవరూ ఫోను కాల్స్ రిసీవ్ చేయాలో తెలియని పరిస్థితుల్లో ఉంటున్నారు.